



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 286 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 22 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 286 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 22 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి

## విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ








- ప్రపంచం సంఘర్షణలతో ఉన్నప్పుడు యోగా శాంతి మార్గం చూపుతుందన్న ప్రధాని
- విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న మోదీ
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు
- యోగా కేవలం వ్యాయామం కాదు, జీవన విధానమని ఉద్బోధ

- విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- కార్యక్రమానికి 1.44 లక్షల యోగా శిక్షకులు నమోదు చేసుకున్నారని వెల్లడి
- సూర్య నమస్కారాలతో గిరిజన విద్యార్థుల గిన్నిస్ రికార్డును ప్రస్తావించిన సీఎం
- యోగా క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందిస్తుందని వ్యాఖ్య

### విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం..

## 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

- ఏపీ ప్రభుత్వ యోగాంధ్ర-2025 గిన్నిస్ రికార్డు నమోదు
- విశాఖలో 3 లక్షల మందికి పైగా ప్రజల భాగస్వామ్యం
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఈ ఘనత
- రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు సాగిన యోగాసనాలు
- గతంలో సూరత్‌లో నెలకొల్పిన రికార్డును అధిగమించిన ఏపీ




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని

వివరాలు 2లో..

## నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

- సుమీ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లిన రష్యా సైన్యం
- నాటోలో చేరే ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకోవాలని సూచన
- పరిస్థితి తీవ్రం కాకముందే ఒప్పందం చేసుకోవాలని కీవ్‌కు పిలుపు





**పెన్ పవర్ డెస్క్:**రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భవిష్యత్తుపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం రష్యాకు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో కీవ్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, పరిస్థితి మరింత దిగజారకముందే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, "రష్యన్లు, ఉక్రెయిన్లు చారిత్రకంగా ఒక్కటే. ఈ లెక్కన చూస్తే ఉక్రెయిన్ మొత్తం మాదే అవుతుంది. అయినప్పటికీ, కీవ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాలను ఉక్రెయిన్ అంగీకరించాలని, మాస్కో భౌగోళిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు.

వివరాలు 2లో..

### పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే:

## సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం
- పాకిస్థాన్ ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ
- పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని

వివరాలు 2లో..

## ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది

- తన పాత్ర, బాధ్యతలపై పార్టీదే తుది నిర్ణయమన్న కేంద్ర మంత్రి
- ప్రస్తుతం రోడ్ల పనుల కంటే వ్యవసాయం, సామాజిక కార్యక్రమాలపైనే ఎక్కువ శ్రద్ధ
- విదర్భ రైతుల ఆత్మహత్యలు ఆపడమే తన లక్ష్యమని వెల్లడి
- దేశ జనాభా పెరుగుదల ఆర్థిక సమస్యేనని, మతపరమైంది కాదని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో ప్రజలు చూసింది కేవలం ఒక న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మొదలు

వివరాలు 2లో..



## అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

- విశాఖలో జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో డీప్యూటీ సీఎం ప్రసంగం
- యోగా ప్రాముఖ్యతను రుగ్వేదం చెప్పిందని.. మోదీ ప్రపంచానికి చాటారని వెల్లడి
- ప్రధాని మోదీ సమక్షంలో చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు సాధిస్తామని వ్యాఖ్య
- సాగర తీరంలో 11వ యోగా దినోత్సవ వేడుకలకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

**పెన్ పవర్ డెస్క్:**యోగా అనేది భారతీయులకు దక్కిన అమూల్యమైన గౌరవమని, దీనిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెందుతుందని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ

వివరాలు 2లో..



## చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర విమర్శలు

- రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపణ
- చంద్రబాబు తప్పులను జగన్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్య



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? క్యాడర్ లోనే అనుమానం

మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హోదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి...**

జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు.

**అధికారం కోల్పోయిన వెంటనే...**

కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫేస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు. అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు.

**ప్రభుత్వ సలహాదారుగా నియమించినా...**

కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది.

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..

ప్రపంచం నేడు అనేక సంఘర్షణలు, అశాంతి, అస్థిరతతో సతమతమవుతున్న తరుణంలో యోగా శాంతి మార్గాన్ని నిర్దేశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విశాఖపట్నంలో ఈ ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ జాతీయ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు.

విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. "దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారు. ద

**యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం: సీఎం చంద్రబాబు**

యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "యోగాను భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన దార్శనిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆయన ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించి, యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు," అని కొనియాడారు. నేడు 175కు పైగా దేశాల్లో, 12 లక్షల ప్రదేశాల్లో 10 కోట్లకు పైగా ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయత, ప్రాంతం, మతం, భాషలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను స్వీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.యోగా వల్ల శరీరం, మనసు, ఆత్మల కలయిక జరుగుతుందని, ఇది శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, రోగనిరోధక శక్తి పెంపు, ఆత్మవిశ్వాసం, స్వీయ ఆవిష్కరణ, మానసిక ప్రశాంతత, అంతర్గత శాంతి, సంపూర్ణ శ్రేయస్సుకు దోహదపడుతుందని వివరించారు. దీని ఫలితంగా హింస తగ్గి శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ (ఏఐ)తో సహా సాంకేతిక పరిజ్ఞానం యోగాను మరింత అందుబాటులోకి తెచ్చిందని చంద్రబాబు తెలిపారు.

ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.4 లక్షల ప్రదేశాలలో 2.17 కోట్ల మందికి పైగా భాగస్వాములను నమోదు చేశామని సీఎం వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే నగరం నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల మేర 3 లక్షల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, మొత్తం 1.7 కోట్ల సర్టిఫికేట్లు జారీ చేశామని వెల్లడించారు. నిన్న 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని, వారికి అభినందనలు తెలిపారు.

యోగాలోని వివిధ అంశాలపై ప్రపంచవ్యాప్త పోటీలు ప్రారంభమయ్యాయని, సెప్టెంబరులో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండటం సంతోషకరమని అన్నారు. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, చివరికి ఒలింపిక్ క్రీడలలో యోగాను చేర్చడానికి కృషి చేయాలని ప్రధానమంత్రిని కోరారు. "ఏదైనా చరిత్ర సృష్టించాలన్నా, రికార్డును బద్దలు కొట్టాలన్నా అది నరేంద్ర మోదీజీ వల్లే సాధ్యం, అందుకే నేను ఆయనను అభ్యర్థిస్తున్నాను," అని చంద్రబాబు అన్నారు. గత పదేళ్లుగా ప్రధాని మోదీ యోగాను ప్రోత్సహించడం వల్లే ఇది ప్రజా ఉద్యమంగా మారిందన్నారు.

ప్రతి ఒక్కరూ తమ కోసం రోజుకు ఒక గంట యోగాకు కేటాయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "యువత యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా, వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి డిజిటల్ ప్రపంచంలో ఏకాగ్రత, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంచే శక్తివంతమైన సాధనంగా స్వీకరించాలి. నిరంతర సాధనతో మీ జీవితంలో అద్భుతాలు చూడగలుగుతారు," అని యువతకు పిలుపునిచ్చారు. ఇది అంతిమంగా సంతోషకరమైన సమాజానికి దారితీస్తుందని, "ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్ విజన్ 2047', 'వికసిత్ భారత్'లో ఇది కూడా ఒక ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ యోగా, ప్రకృతి వైద్యం, హరిత ఇంధనం, స్వచ్ఛభారత్, ప్రకృతి వ్యవసాయం వంటివాటిని పునరుజ్జీవింపజేశారని, ఆయన దార్శనికత కేవలం ఆరోగ్యకరమైన ప్రపంచ సమాజం కోసమే కాకుండా, ఆరోగ్యకరమైన భూగ్రహం కోసం కూడా అని చంద్రబాబు ప్రశంసించారు. "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" స్ఫూర్తిని బలోపేతం చేయడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సంతోషం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

- మొదటి పేజీ తరువాయి

యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. సూర్య భగవానునికి, యోగ విద్యను అందించిన ఆదియోగి పరమశివునికి, యోగశాస్త్ర రూపంలో మనకందించిన పతంజలి మహర్షికి వందనాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.భారతీయ సనాతన ధర్మం యొక్క విశిష్టతను యోగా ద్వారా విశ్వవ్యాపితం చేసిన దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. యోగా సాధకులు ఎంతటి దృఢచిత్తాన్ని కలిగి ఉంటారో, ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో చెప్పడానికి ప్రధాని మోదీయే నిలువెత్తు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం యావత్ భారత ప్రజలకు, భారతీయులందరికీ దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు.2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ యోగా దినోత్సవంపై తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, దాదాపు 177 దేశాలు మద్దతు పలికాయని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. అంతర్జాతీయంగా ఇంతటి మద్దతు కూడగట్టడం వల్లే 2015 నుంచి యోగా దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ ఏడాది విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక కావడం సంతోషకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచిందని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు."వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే థీమ్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యోగా గొప్పదనాన్ని ఋగ్వేదంలోనే మన మహానుభావులు తెలియజేశారని, దానిని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

- మొదటి పేజీ తరువాయి

పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు.

భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

**పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

# ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది

- మొదటి పేజీ తరువాయి

కాలేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వర్తించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నితిన్ గడ్కరీ తన భవిష్యత్ ప్రణాళికలు, పార్టీలో తన స్థానం గురించి పంచుకున్నారు. "ఇప్పటివరకు మీరు చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించాలి అనే విషయాలను పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించినా దాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తాను" అని గడ్కరీ తెలిపారు.ఇటీవల తాను రోడ్ల నిర్మాణ పనుల కంటే వ్యవసాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన గురించి ప్రస్తావిస్తూ, విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కృషి చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని గడ్కరీ అన్నారు. దేశంలో తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలోని తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు."దేశ జనాభానే దీనికి ప్రధాన కారణం. జనాభా నియంత్రణను భాషాపరమైన లేదా మతపరమైన సమస్యగా చూడకూడదు. దాన్ని ఒక ఆర్థిక సమస్యగా పరిగణించాలి. దేశంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల ఆ ఫలాలు అందరికీ పూర్తిస్థాయిలో అందడం లేదు" అని ఆయన విశ్లేషించారు. గత రెండు పర్యాయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గడ్కరీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ ప్రగతికి దోహదపడిన పలు కీలక నిర్ణయాలను, పథకాలను ఆయన ప్రస్తావించారు.

# నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే

- మొదటి పేజీ తరువాయి


ప్రస్తుత సైనిక పరిణామా లపై పుతిన్ స్పందిస్తూ, "సరిహద్దు వెంబడి నిరంతర షెల్లింగ్‌తో ఉక్రెయిన్ మాకు ముప్పు కలిగిస్తోంది. అందుకే, ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మా బలగాలు సుమీ ప్రాంతంలోకి సుమారు 10 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం మా లక్ష్యం కాదు. కానీ, పరిస్థితి తీవ్రంగా మారితే, దానిని మా అధీనంలోకి తీసుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం" అని హెచ్చరించారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆశను వదులుకోవాలని పుతిన్ గట్టిగా సూచించారు. "ఈ సైనిక చర్య మీ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అది మరింత తీవ్రరూపం దాల్చకముందే మాతో చర్చలకు వచ్చి, ఒక ఒప్పందం చేసుకోవాలి. రష్యా సైనికుడు ఎక్కడ అడుగుపెడితే, ఆ ప్రాంతం మాదే అవుతుందన్న నిజాన్ని గుర్తుంచుకోవాలి" అంటూ పుతిన్ ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని తాము కోరుకోవడం లేదని, కానీ వాస్తవాలను అంగీకరించి ముందుకు సాగాలని ఆయన వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రిగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యా రని, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్ రైతుల సమస్యలపై తక్షణం స్పందించి, గిట్టుబాటు ధర కల్పించేవారని గుర్తుచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని, వీధుల్లోనే గంజాయి అమ్ముతున్నారని సజ్జల ఆరోపించారు. వైసీపీ శ్రేణులపై తప్పుడు కేసులు బనాయిస్తూ పోలీసులు వేధిస్తున్నారని, ప్రభుత్వాన్ని

ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తన తప్పులను ఇతరులపై, ముఖ్యంగా జగన్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, వీటిపై ప్రజల పక్షాన వైసీపీ నిరంతరం ప్రశ్నిస్తూనే, పోరాడుతూనే ఉంటుందని సజ్జల స్పష్టం చేశారు. కేవలం మీడియా హైప్‌తోనే చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

## 'యోగాంధ్ర' విజయవంతానికి చంద్రబాబు, లోకేశ్ తీవ్రంగా శ్రమించారు: మంత్రి అనగాని




రాష్ట్రవ్యాప్తంగా 'యోగాంధ్ర' కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. యోగాంధ్రను ఇంతటి విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అందించిన సహకారం, వారి కృషి ఎనలేనిదని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్న రాష్ట్ర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఒక అరుదైన రికార్డును నెలకొల్పిందని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంతో యావత్ ప్రపంచం ఒక్కసారిగా ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. కేవలం విశాఖపట్నంలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు ఉత్సాహంగా యోగాసనాల్లో పాలుపంచుకున్నారని మంత్రి తెలిపారు. దాదాపు రెండు కోట్లకు పైగా ప్రజలు యోగాంధ్రలో పాల్గొని ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించారని ఆయన వివరించారు. ఈ అపూర్వ స్పందన యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తోందని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# పెంటపాడు ఐటీఐలో రెండవ విడత ప్రవేశ ప్రక్రియ ప్రారంభం



ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 21:**-పెంటపాడు ప్రభుత్వ ఆర్ఐటీఐ కళాశాల, అప్పర్ సీలేరు కేంద్రాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి రెండవ విడత ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి తెలిపిన వివరాల ప్రకారం, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి జులై 15, 2025 చివరి తేదీ. ఆసక్తి గల విద్యార్థులు %ఉఉఉ.ఊఅ.ఖజూ.స్త్రశీజ.ఐఅ% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జులై 17, 2025న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ కేంద్రంలో ధృవీకరణ (వెరిఫికేషన్) కోసం హాజరుకావాలి. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన అభ్యర్థుల కోసం జులై 21, 2025 ఉదయం 10:00 గంటలకు పెంటపాడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రవేశానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 9885549944, 9494377833 నంబర్లకు సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# నాడు దీపావళి వద్దంటే మానేశారు.







- నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు
- యోగా డే సూపర్ హిట్ ప్రజల సహకారంతో గ్రాండ్ సక్సెస్ అయింది
- విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించే అవకాశమిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు
- రోజూ గంట పాటు యోగా చేయండి.. ఆరోగ్యం కోసం చేసే ఖర్చులు ఉండవు
- సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధించి న గిరిజన విద్యార్థులను అభినందిస్తున్నా
- ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి రాదు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ సమానంగా అభి వృద్ధిని వికేంద్రీకరిస్తున్నాం
- విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేసిన మంత్రులు,అధికారులకు సీఎం ప్రశంస

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 21 :-** విశాఖపట్నంలో నిర్వహించిన 11 వ అంతర్జా తీయ యోగా దినోత్సవం సూపర్ హిట్ అయిం దని, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉదయం 6 గంటలకు యోగా చేసే ప్రదేశానికి రావాలని ఔత్సాహికులకు పిలుపునిస్తే తెల్లవా రు 2 గంటల నుంచే వేదిక వద్దకు చేరుకున్నార ని అన్నారు. కార్యక్రమం నిర్వహణకు ప్రకృతి సహకరించడంతో పాటు వరుణదేవుడు కూడా కరుణించాడని తెలిపారు. యోగా చేయాలను కున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్ తో వచ్చారని వెల్లడించారు. ఒకే వేదిక వద్ద 3 లక్షల మందికి పైగా యోగా చేయటం, 22,122 మంది గిరజన విద్యార్థులు 108 నిమిషాల పాటు చేసిన సూర్య నమస్కారాలతో రెండు గిన్నీస్ రికార్డులు సొంతం చేసుకుని చరిత్ర సృష్టించామని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అనంతరం విశాఖపట్నం కలెక్టరేట్ లో మంత్రులు, అధికా రులతో కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూయోగా డే లో పాల్గొనేందుకు 2.45 కోట్ల మంది రిజిస్ట్రే షన్ చేసుకున్నారు. 20 లక్షల మందికి ధృవ పత్రాలు ఇవ్వాలనుకున్నాం కానీ 1.80 లక్షల దాకా సర్టిఫికేట్లు తీసుకుంటున్నారు. యోగా పట్ల ప్రజల్లో అవగాహన లేకపోయినా, లాభం లేదని భావించినా కార్యక్రమానికి రారు. యోగా తో ఉపయోగం ఉందని భావించటం వల్లే తెల్లవారు ఝామున 2 గంటల నుంచి రావడం ప్రారంభించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ చేసిన కృషి ఫలించింది. 170 దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. ఇవాళ ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వామ్యయ్యారు. యోగా కొందరిది కాదు..అందరిదీ. యోగా ప్రతీ ఒక్కరికీ అవసరమే అనే భావనను ప్రధాని మోదీ తీసుకొచ్చారు.' అని సీఎం చంద్రబాబు కొనియాడారు.నాడు దీపావళి వద్దంటే మానేశా రు.నేడు యోగాడేకి రమ్మంటే తరలి వచ్చారు యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడా నికి మంత్రులంతా బాగా పనిచేశారని సీఎం ప్రశంసించారు. "అధికార యంత్రాంగం, విశాఖ పట్నం జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో చిన్నపాటి ఇబ్బంది కూడా రాకుం డా ఏర్పాట్లు చేశారు. టెక్నాలజీ ఉపయోగించి, కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించారు. ప్రజాప్రతినిధులు సంఘీభావంగా పని చేశారు. విశాఖపట్నం అంటే నాకు అమితమైన అభి మానం. విశాఖ కలెక్టరేట్ తో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇక్కడే ఉన్నాను. తుఫాన్ ధాటికి చెట్లన్నీ పడిపోయి అప్పుడు నగరం కళావిహీ నంగా మారింది. ఆ సమయంలో 11 రోజుల పాటు ఇక్కడే ఉండి సాధారణ స్థితికి తీసుకొ చ్చాను. ఇలాంటి సమయాల్లో ప్రజలు బాధలో ఉండి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉంటారని, చంద్రబాబు ఆదుకుంటారు అనే నమ్మకంతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని.. తాను రెండు సార్లు సీఎంగా పనిచేసినా ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని గతంలో ప్రధాని మోదీ నాతో అన్న మాటలు జీవితంలో మర్చిపో లేను. దీపావళి రోజున టపాసులు కాల్చ వద్దని పిలుపునిస్తే ఒక్క టపాసు కూడా విశాఖలో పేలలేదు. యోగాలో పాల్గొనాలని నిన్న పిలు పునిస్తే అర్ధరాత్రి 2 గంటల నుంచే వచ్చేశారు. నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దీపావళి చేయొద్దంటే మానేశారు. ఇవాళ యోగాడే కి రావాలని విజ్ఞప్తి చేస్తే తరలి వచ్చారు.' అని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.

గిరిజన విద్యార్థులను అభినందిస్తున్నా,22,122 మంది 108 నిమిషాల పాటు సామూహికంగా సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధిం చిన గిరిజన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభి నందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టాం. 100 పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలనుకుంటే 101 చోట్ల నిర్వహించాం. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నీస్ రికార్డ్ సాధిస్తే.నేడు 3 లక్షలమంది పైచిలుకు మందితో యోగా డే నిర్వహించాం. రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా సాధన చేశారు. మొత్తంగా 2.17 కోట్ల మంది పాల్గొన్నారు. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు తయారయ్యారు. కేంద్రం కూడా ప్రమో ట్ చేసేందుకు 5 లక్షల టీ షర్టులు, మ్యాట్లు 5 లక్షలు రాష్ట్రానికి పంపించింది. మంచి కార్యక్ర మాన్ని 30 రోజుల పాటు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినందుకు మీడియా ప్రతినిధులను అభినందిస్తున్నాను. యోగాడే స్ఫూర్తిగా విశాఖపట్నం డిక్లరేషన్ తీసుకొస్తాం. యోగా ఒక గేమ్ ఛేంజర్ అవు తుంది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఈ ఏడాది ఆరోగ్య శాఖకు రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.5 వేలకోట్లకు పైగా ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవకు ఖర్చు చేస్తున్నాం.' అని సీఎం అన్నారు.

ఆర్గానిక్ ఆహారం తీసుకుంటే ఆసుపత్రికి వెళ్లే అవసరం లేదు,ప్రస్తుతం రసాయనాలు ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నామని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన పంజాబ్ రాష్ట్రం వ్యవసాయంలో ఎక్కువ పురుగుమందులు వాడటంతో క్యాన్సర్ రోగులు పెరిగి ప్రతిరోజూ ఢిల్లీకి వైద్యం కోసం ప్రత్యేక రైలులో వస్తున్నారని అన్నారు. "కాలు విరిగినా, గుండె ఆపరేషన్ చేయించినా శరీరం డ్యామేజ్ అవుతుంది. అందుకే రోజులో ఒక గంట పాటు మీ కోసం యోగా చేయండి. మీ కుటుంబానికి, రాష్ట్రానికి కూడా భారం కాకుండా ఉంటారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఇంట్లో వారికి అది భారం అవుతుంది. సమాజంలో అంతా ఆరోగ్యంగా ఉంటే ప్రభుత్వం కూడా ప్రజారోగ్యంపై ఎక్కువ వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. యోగా ను ప్రోత్సహించేలా కార్యాచరణ చేపడతాం. వైద్యారోగ్యం, వ్యవసాయ రంగాల్లో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి సంబంధించి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారుచేస్తున్నాం. యోగా, నేచురోపతి గేమ్ ఛేంజర్ అవుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, నేచురల్ ఫార్మింగ్ ద్వారా ప్రకృతిని కాపాడవచ్చు. యోగాపై నేను, డిప్యూటీ పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకుని కార్యక్రమాన్ని పర్యవేక్షించాం. కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రధాని కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా జీవితంలో ఉపయోపడుతుందని ప్రజలు నమ్ముతున్నారు. ఆయిల్ వాడకం, ఉప్పు తినడం తగ్గించాలి. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు.' అని ముఖ్యమంత్రి వివరించారు. పనిగట్టుకుని టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నా,భారతదేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, సంస్కరణలు రాకుండా ఉంటే కొత్త ఆలోచనలు వచ్చేవి కావని ముఖ్యమంత్రి అన్నారు. 1995 లో సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు.ఈ సాంకే తికతను అందిపుచ్చుకుని భారతీయులు ఎది గారని అన్నారు." రాజకీయ నేతగా అప్పుడు, ఇప్పుడూ సాంకేతిక పరిజ్ఞాన్ని ప్రోత్సహిస్తు న్నాను. టెక్నాలజీని అర్థం చేసుకోవడంలో ప్రధాని మోదీని మించినవారు లేరు.ఏఐ, క్వాం టమ్ వ్యాలీ అంటే చాలామందికి అర్థం కావడం లేదు. ప్రపంచ దేశాల్లో ఉన్న భారత సంతతి వారే తలసరి ఆదాయంలో ఆయా దేశాల వారి కంటే ముందున్నారు. మంచి విజ్ఞానం, ఆలోచన లు ఉన్న అధికారులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు సాధిం చొచ్చని ముఖ్యమంత్రి అన్నారు.అన్ని ప్రాంతాల కూ సమానంగా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నాం,

'విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజలందరి సెంటిమెంట్ అని దానిని కూటమి ప్రభుత్వం కాపాడిందని సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖ రైల్వే జోన్ నిర్మాణ పనులు, జరుగుతున్నాయ ని, పోలవరం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సమానంగా ఉండేలా అభివృద్ధిని వికేంద్రీకరిస్తున్నామని స్పష్టం చేశారు. "విశాఖకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ సంస్థలు కూడా వస్తున్నా యి. రాయలసీమలో కూడా పరిశ్రమలు ఏర్పా టు చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేవారికి అదనంగా ప్రోత్సహకా లు కూడా ఇస్తామని ప్రకటించాం. విశాఖపట్నా నికి చాలా భవిష్యత్ ఉంది. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలతో కలిపి ఎకనమిక్ కారిడార్‌గా ఏర్పాటు చేస్తాం. విశాఖ నగరం మరో ముంబైలాగా తయారు అవుతుంది. తిరుపతి కేంద్రంగా రాయలసీమను, అమరావతి కేంద్రంగా అక్కడి జిల్లాలను అభివృద్ధి చేస్తాం. ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు పెట్టాం. 7 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించాం. ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి కేబినెట్, ఎస్ఐపీబీ సమావేశాలు ఉంటాయి. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. దీని ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. యువతకు ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# యోగాంధ్ర - ఒక చారిత్రక విజయం

- యోగా మన జీవన విధానం కావాలి
- యోగా డే గ్రాండ్ సక్సెస్ సత్తా చాటారు
- శారీరక- మానసిక ఆరోగ్యానికి మార్గం యోగా
- ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో యోగాకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు
- ఒలంపిక్, కామన్ వెల్త్ క్రీడల్లో యోగాను ప్రవేశపెట్టేలా ప్రధాని చొరవ చూపాలి
- 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేపట్టి గిన్నీస్ రికార్డు సృష్టించారు
- విశాఖలో నిర్వహించిన యోగాడేలో సీఎం చంద్రబాబు నాయుడు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 21 :** యోగా సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబా బు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్ర మంలో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి చంద్రబాబు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశం, ప్రాంతం, మతం, భాషతో సంబంధం లేకుండా యోగాకు ఆమోదం లభించింది. శరీ రం, మనస్సు, ఆత్మలను కలిపేందుకు యోగానే మార్గం. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది. ఒత్తిడిని అధిగమించ వచ్చు, రోగనిరోధక శక్తిని పెంపొం దించుకోవ చ్చు. అలాగే ఆత్మవిశ్వాసం పెంచుకోవడం.. మానసిక ప్రశాంతతకు యోగా ఉపకరిస్తుంది. యోగా హింసను తగ్గిస్తుంది. శాంతిని ప్రోత్సహి స్తుంది. ఏఐతో సహ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో యోగా మరింత విస్తృతమైంది." అని అన్నారు.ప్రధాని మోదీతోనే యోగాకు గుర్తింపు, యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోదీ కారణమని చంద్రబాబు గుర్తు చేశారు. "యోగాకు ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రధాని మోదీ యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు. మోదీ చొరవతో మన భారతదేశ సంస్కృతి అయిన యోగాను 175కు పైగా దేశాలలో, 12 లక్షల ప్రదేశాలలో, 10 కోట్ల మందికి పైగా ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారు. అని చంద్రబా బు అన్నారు.యోగాంధ్ర - ఒక చారిత్రక విజయం





ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని కల్పించి, విశాఖకు వచ్చి యోగా డేలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. "ప్రధాని మోదీ విజన్‌తో స్ఫూర్తి పొంది, ఏపీలో ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రచారాన్ని నిర్వహించాం. దీంట్లో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మందికి పైగా యోగాలో పాల్గొన్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్లు చేపట్టాం. ఈరోజు ఒకే ప్రదేశంలో 3 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. 1.70 కోట్ల మందికి ధృవపత్రాలు జారీ చేశాం. శుక్రవారం 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి గిన్నీస్ రికార్డు సాధించడం మనకు గర్వకార ణం." అని చంద్రబాబు పేర్కొన్నారు.ఒలింపిక్స్ లో యోగాను చేర్చేలా ప్రధాని చొరవ చూపాలి, యోగాకు ప్రపంచవ్యా ప్తంగా గుర్తింపు లభించ డమే కాకుండా.. వివిధ దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. సెప్టెంబర్‌లో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండడం ఆనందంగా ఉంది. యోగాను ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్ క్రీడలలో చేర్చేలా ప్రధాని మోదీ చొరవ చూపాలని కోరుకుంటు న్నాను. ప్రకృతి వైద్యానికి చెందిన అంశాలు, పరిశోధనకు ప్రోత్సాహం వంటి వాటితో యోగాను మరింత ముందుకు తీసుకెళ్లాలి. యోగా ఇప్పుడు ఉద్యమంగా మారింది. చరిత్ర సృష్టించాలన్నా.రికార్డులు బ్రేక్ చేయాలన్నా ప్రధాని మోదీకే సాధ్యం. యోగా మన జీవితంలో భాగం కావాలి. ప్రజలు ప్రతిరో జూ ఒక గంట యోగా కోసం సమయం కేటాయించాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో క్రమశిక్షణ, సృజనాత్మకత వంటి అంశాలు పెంచుకోవడం చాలా అవసరం. దీనికి యోగా ఉపకరిస్తుంది. వ్యాయామంగానే కాకుండా.. ఓ శక్తివంతమైన సాధనంగా యోగాను ఆచరిద్దాం." అని ముఖ్యమంత్రి అన్నారు.విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 %ఉ% వన్ ఎర్త్ - వన్ హెల్త్,యోగా వల్ల సంతోషకరమైన సమాజం ఏర్పడుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా "విజన్ స్వర్ణ ఆంధ్ర 2047 ప్రణాళికను అనుసరించి అభివృద్ధి, సంక్షేమాలను సాధించ డంతో పాటు హెల్తీ వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడమే లక్ష్యం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం వల్లే యోగా, ప్రకృతి చికిత్స, ఆయుర్వేదం, గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, ప్రకృతి వ్యవసాయం వంటి వాటి పునరుద్ధరణ సాధ్య మైంది. మోదీ విజన్ వల్ల ప్రపంచవ్యా ప్తంగా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతోంది. వన్ ఎర్త్ - వన్ హెల్త్ స్ఫూర్తిని బలోపేతం చేయడానికి కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.ఏపీలో నెల రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. "ఇక్కడికి వచ్చిన వారితో పాటు.. యోగాడేలో పాల్గొన్న వారంతా చారిత్రాత్మక మైన కార్యక్రమంలో పాల్గొన్నట్లే. తెలుగు ప్రజలు 30 రోజుల పాటు ఒక దీక్షలా, ఒక ఉద్యమంలా యోగా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. సత్తా చాటారు. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని ఆచరించి, జీవన విధానంగా మార్చుకుని అందర్లో చైతన్యం తీసుకువస్తూ తెలుగు జాతి ప్రపంచానికి ఆదర్శంగా నిలవా లని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మో దీని సీఎం చంద్రబా బు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలంకారీ శాలువాతో సన్మానిం చి.లక్ష్మీ నరసింహస్వామి జ్ఞాపికను అందచేశారు.

# యువత పోరు వినపడదా! "చంద్రబాబు"

- హామీలన్నీ గాలికి వదిలిన కూటమి
- ఉద్యోగాలేవి? రూ.3000 నిరుద్యోగ భృతి ఎక్కడ?
- 23న "యువత పోరు" పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 21 :**వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జూన్ 23 వ తేదీన జరగనున్న యువత పోరు ను విజయవంతం చేయాలని దక్షిణ వైసిపి క్యాడర్ కు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆశీలమెట్ట కార్యాలయంలో యువత పోరు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధాల పుట్ట అని మరొకసారి రోజు అయిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ముఖ్యంగా యువత కిచ్చిన హామీలు గాలికి వదిలేసారన్నారు. ఉన్న ఉద్యోగాలని తొలగించి లక్షల మంది వాలం టీర్లను రోడ్డుపాలు చేశారన్నారు. పైగా 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఏడాది గడిచినా ఆ ఊసే లేదన్నారు. గతంలో అధికా రంలో ఉన్నప్పుడు ఇలానే నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల చివరి రెండు నెలలు వేసి మభ్యపెడదామని చూశారన్నారు.కానీ వైయ స్సార్సీపి అధికారంలోకి వచ్చి ఒక్క రూపాయి లంచం లేకుండా రెండున్నర లక్షల కోట్ల రూపా యలు ప్రజల ఖాతాల్లోకి చేరవేసిందన్నారు. అంతకుమించి ఇస్తామని పేద ప్రజలకు ఆశ చూపి గద్దెనెక్కిన చంద్రబాబు తన వక్ర బుద్ధిని మరొకసారి చూపాడని వాసుపల్లి దుయ్యబట్టా రు. పవన్ కళ్యాణ్ కేవలం పోస్టర్లకు మాత్రమే పరిమితమైనాడన్నారు.యువతకిచ్చిన హామీ లు తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి వారి పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, 31వ వార్డ్ కార్పొరేటర్ బిపిన్ జైన్ , వార్డ్ ప్రెసిడెంట్స్ నీలపు సర్వేశ్వర రెడ్డి 27వ వార్డ్ ప్రెసిడెంట్, 30వ వార్డశమంతుల మాణిక్యాలరావు , 32వ వార్డ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, 33వ వార్డ్ ప్రెసిడెంట్ మూతబత్తుల రమేష్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, ఎర్రినమ్మ గుడి లింగం శీను, లండ రమణ, 34వ వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి 36వ వార్డ్ ప్రెసిడెంట్, మొహమ్మద్ షకీల్, 37వ వార్డ్ ప్రెసిడెంట్,ఆకుల యేషు 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్ 27వ వార్డ్ 42 వ వార్డ్ ప్రెసిడెంట్ భీశెట్టి ప్రసాద్,దొడ్డి రామానంద్ జిల్లా అధికార ప్రతినిధి,అభిరెడ్డి ఆదివిష్ణు రెడ్డి జిల్లా సెక్రటరీ,సనపల రవీంద్ర భారత్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు,వడ్డది దిలీప్ జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు,దూడ అప్పారావు జిల్లా వాలంటరీ విభాగం వైస్ ప్రెసిడెంట్,గరికిన వెంకటేష్ జిల్లా విద్యార్థి విభాగం వైస్ ప్రెసిడెంట్,కోన శంకర్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ , రీసు అనురాధ స్టేట్ మహిళా విభాగం సెక్రెటరీ వసరళ సుబ్రహ్మణ్యం ( సువార్త రాజు ) సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, ఆకుల శ్యామ్ సౌత్ %రాజ% సెల్ ప్రెసిడెంట్, వి టీ కృష్ణ కుమార్ గారు సౌత్ స్టూడెంట్ సెల్ ప్రెసిడెంట్,మల్లా బుజ్జి సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్,బోనుగు రాజు పాత్రుడు సౌత్ వైయస్ఆర్టియుసి ప్రెసిడెంట్, కొణతాల కృష్ణవేణి సౌత్ అంగన్వాడీ విభాగం ప్రెసిడెంట్, పెనుగంతి సూర్య నాయుడ సౌత్ సంస్కృత విభాగం ప్రెసిడెంట్ , బేవర మహేష్ గారు సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్,గరికిన చంద్రశేఖర్ సౌత్ వికలాంగుల విభాగం ప్రెసిడెంట్,పిల్ల అప్పారావు సౌత్ ఇంటలెక్చువల్ విభాగం ప్రెసిడెంట, జీరు సూర్యనారాయణ (సుధా) సౌత్ ప్రచార విభాగం ప్రెసిడెంట్,%న%సాగర్, దశమంతుల చిన్ని, భానుమూర్తి, రాము, కోరాడ సురేష్, బోరా శ్రీనివాస్ రెడ్డి, గంగళ్ల రామరాజు, వేణు,నాగమణి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు



**పెన్ పవర్ : జి మాడుగుల మండలం.అల్లూరి సీతారామరాజు జిల్లా: జూన్( 21 )** అల్లూరి సీతరామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో జూన్ 23 న పార్టీ ఆఫీస్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ

అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా యూత్ అధ్యక్షులు గబ్బాడి శేఖర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలం నుండి ఎటువంటి హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగ యువతకు 3000 మృతి ఇవ్వనందున వీటిపై ఈ నెల 23వ తేది న నిరనస ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం 23 వ తేదీన జరగబోయే కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి అల్లూరి సీతరామరాజు జిల్లా అన్ని నియోజకవర్గాల నుండి నిరుద్యోగులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సోలభం సర్పంచ్ ఐసారం హన్మాంతరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు నుర్మనీ మత్యకొండబాబు గారు, బి. మత్య కొండబాబు గారు, %వా%. వేణు గారు, యం. బాలు గారు, నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజలు,కూటమి నేతలు,అధికారులు సమన్వయం తో యోగాంధ్ర విజయవంతం

- వి.ఎమ్.ఆర్డి.ఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 21 :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో తెల్లవారుజామునే యోగా లో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదే, విశాఖ వేదిక గా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డు సాధించటం దేశానికి గర్వకారణం, ప్రజ లు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్ర లో పాల్గొనటం విశేషం,ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం,అందుకు ప్రజలు తమ వంతు సహకారం యోగా లో పాల్గొని అందించారు,యోగాంధ్ర తో ప్రపంచం అంతా విశాఖ వైపు చూసింది.యోగంధ్ర తో విశాఖ ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసింది.

యోగంధ్ర విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలు అధికారులకు కృతజ్ఞతలు

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



**గాజువాక: పెన్ పవర్, జూన్ 21**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో దయల్ నగర్ ప్రాంతానికి చెందిన రాపేటి గోవిందరాజు, లత దంపతులు స్వామి వారి అలంకరణ వస్తువులు వస్త్రాలు భద్రపరుచుటకు ఒక బీరువాను, గరుడ స్వామి విగ్రహ ప్రతిష్టించడానికి ఆలయ నిర్మాణకి వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆదివారం ఉదయం 5 గంటల నుండి గరుడవారి విగ్రహ ప్రతిష్ట మరియు మహాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. భక్తులు అభిషేకమునకు కావలసిన పంచదార తేనె పల రసాలు మొదలగు వస్తువులు ఏదైనా స్వామివారికి సమర్పించాలని అనుకున్నవారు ఆలయమునకు అందించవలసిందిగా కోరడమైనది.ఈకార్యక్రమంలో మిత్తన అప్పల రెడ్డి,పెంటకోట రాజు, కొవిరి జానకి, ఉష, నాగమణి, సత్యవతి, లక్ష్మమ్మ, బొబ్బిలి స్వాతి, కుమారి, మంగ, శ్రీలక్ష్మి, పద్మ, అనూష, హిమాజ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమానికి వాసుపల్లి స్థల పరిశీలన



- నిరుద్యోగులకు ఏడాది బకాయి రూ. 36,000 చెల్లించాలి
- కార్పొరేటర్ తోట పద్మావతి, వైసీపీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి సందర్శన

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 21 :**వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 23వ తేదీన జరగనున్న యువత పోరు కార్యక్రమానికి 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి తో కలిసి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జిల్లా పరిషత్ ప్రాంగణాన్ని పరిశీలన చేశారు. యువత పోరు కార్యక్రమా న్ని దక్షిణ వైసీపీ శ్రేణులు విజయవంతం చేయా లని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు నిరు ద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరు ద్యోగ భృతి ఇస్తామని, అధికారంలోకి వచ్చి 12 నెలలు పూర్తయినప్పటికీ అమలు చేయకపో వడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే నిరుద్యోగు లకు 12 నెలల బకాయి నిరుద్యోగ భృతిని రూ 36,000 లు చెల్లించాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు బూటక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయా లని అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా జగన్మో హన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజ లకు పథకాలు అందజేశారన్నారు. 99% ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదే అన్నారు. కానీ ఎన్నికల మేనిఫెస్టో ను చిత్తు పేపర్ల చూసే చంద్రబాబు తీరు నేటికీ మారలేదు అన్నారు. ఈ ఏడాది కూటమిపాల నంతా రెడ్ బుక్ రాజ్యాంగంతో లోకేష్ బాబు నడిపిస్తున్నాడని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యా డని వాసుపల్లి దుయ్యబట్టారు. విద్యార్థులకు నిరుద్యోగులకు మోసం చేస్తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం పై వైఎస్ఆర్సిపి యువత పోరు కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని వాసుపల్లి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు వద్ద దిలీప్,34 వ వార్డ్ కార్పొరేటర్ మరియు వార్డ్ ప్రెసిడెంట్ తోట పద్మావతి, లింగం శ్రీను, ఎర్రినమ్మ గుడి చైర్మన్ లండ రమణ,30 వ వార్డ్ ఇంచార్జ్ దస్మంతుల చిన్ని,35 వ వార్డ్ ఆలూపన కనకా రెడ్డి,సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవార మహేః, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ %ఎ%% సెల్ ప్రెసిడెంట్ ఆకులు శ్యాం, సౌత్ మేధావుల విభాగం పిల్లప్రెసిడెంట్ అప్పారావు,కోరాడ సురేష్,సాగర్,రాము, గంగళ్ల రామరాజు,దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనలో



**విశాఖ నగర పారి శుధ్యానికి,సుందరీకరణకు తొలి ప్రాధాన్యత**
**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 21 :**విశాఖ నగరంలో పారిశు ధ్యానికి, సుందరీకర ణకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో జీవీఎంసీ నూతన కమి షనర్ గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ని పారిశుద్ధ్యం, సుందరీకరణకు తొలి ప్రాధాన్య త ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనలో భాగంగా తాగునీరు, వీధి దీపాలు, కాలువలు, రోడ్లు మొదలైన వాటికి ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. జీవీఎంసీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా లు యొక్క నిధులు సక్రమంగా ఉపయోగించి విశాఖ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ మరియు మేయర్, కార్పొరేటర్ల సలహాలు, సూచనలు పరిగణన లోనికి తీసుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ దేశంలోనే ఉత్తమ ర్యాంకు సాధించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని, విశాఖ అభివృద్ధి దిశగా డి పి ఆర్ ప్రకారం ప్రతిపాదిత మెట్రో ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లుకు జీవీఎంసీ తరఫున సహకారం అందిస్తానని తెలిపారు. నగరంలో గల ఖాళీ స్థలాల ను సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని, పార్కులు, కూడళ్ళు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని, మురుగు కాలువలలో క్రాసింగ్ నుండి తాగునీటి పైపులు వెళ్లడం వలన నీరు కలుషితం కాకుండా వాటిని క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రధాన కాలువల లోని వ్యర్థాలు తొలగించేలా చర్యలు చేపడ తామని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ జ్వరాలపై సీజనల్ సర్వే నిర్వహిస్తా మని తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమా లు చేపట్టి దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే యింగ్, సీడ్ బాల్స్ వెదజల్లడం తదితర దోమల నియంత్రణ కార్యక్రమాలను చేపడతామన్నారు. పాత నగరంలోని కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని ప్రజలు ,స్థానిక ప్రజాప్రతినిధుల సహకా రంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రోడ్ల అభివృద్ధి పై సర్వే నిర్వహిస్తామని అడ్డంకులు ఉంటే న్యాయపరంగా వాటిని పరిష్కరిస్తామని, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ ను పూర్తి చేస్తామని తెలిపారు.నగరంలో సీసీ కెమెరాలు నిఘా వ్యవస్థను పోలీస్ డిపార్ట్మెంట్ ,జీవీఎంసీ సమన్వయంతో నిర్వహిస్తామన్నారు. విశాఖ నగరాన్ని ఇతర నగరాలతో సిస్టర్ సిటీస్ గా కోలాబరేట్ చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. కోస్టల్ సిటీ అయిన విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- ఒక భూమి - ఒక ఆరోగ్యం కోసం యోగా





**గాజువాక :పెన్ పవర్, జూన్ 21:**శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2025 జూన్ 21న ఘనంగా నిర్వహించారు . ఒక భూమి – ఒక ఆరోగ్యం కోసం యోగా అనే అంతర్జాతీయ నినాదంకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యోగా యొక్క ప్రయోజనాలపై అవగాహనతో ప్రారంభమైంది. అనంతరం అందరూ కలసి సూర్యనమస్కారాలు, యోగాసనాలు వేశారు . ఈ కార్యక్రమం శారీరక–మానసిక సమతౌల్యానికి దోహదపడుతుందని స్కూల్ యాజమాన్యం అన్నారు.శ్రిష్టి వరల్డ్ స్కూల్ డైరెక్టర్ సుశీల రాణి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను విద్యార్థులలో అలవరచడం ద్వారా శ్రిష్టి స్కూల్ వారి జీవితకాల ఆరోగ్యాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

శ్రిష్టి వరల్డ్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘనా కంభం మాట్లాడుతూ, యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం అని,శ్రిష్టి లో విద్యార్థులు శారీరకంగా బలంగా, మానసికంగా స్థిరంగా ఉండే వ్యక్తిత్వాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని,. యోగా దినోత్సవం మనం ఆరోగ్యంగా ఉండటానికి, భూమిని కూడా ఆరోగ్యంగా ఉంచటానికి చేసే కృషికి గుర్తు అన్నారు.ఈ కార్యక్రమం యోగా ను ప్రతి రోజూ జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రతిజ్ఞతో ముగించారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు



**గాజువాక:పెన్ పవర్,జూన్ 21:**విశాఖపట్నంలో జరుగుతున్న యోగాంధ్ర ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కు 66వ వార్డు నుండి టిడిపి శ్రేణులు కార్యకర్తలు వార్డు నివాసితులు భారీగా భారీగా తరలి వెళ్లారు. 66వార్డు అధ్యక్ష, కార్యదర్శులు గోమాడ వాసు, మహమ్మద్ ముర్తజ, వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు పెంటకోట పవన్, లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంబాయి, లీలారాణి, బల్కిషా తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న యువత పోరు

**-యువకులంతా పాల్గొనాలని గణేష్ పిలుపు**




**నర్సీపట్నం, పెన్ పవర్ (జులై 21) :**ఈ నెల 23న జరగనున్న యువత పోరు కార్యక్రమంలో నియోజకవర్గంలో యువకులంతా పాల్గొనాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు వై యస్ జగన్ యువతపోరు కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో కార్యక్రమానికి సంబందించిన గోడపత్రికను మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, నియోజకవర్గ యువనాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి, నేటి వరకు ఆ ఊసే ఎత్తలేదన్నారు. కూటమి నేతలు నిరుద్యోగులకు చేసిన దగాకు నిరసనగా ఈనెల 23న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి, కలెక్టర్లకు వినతి పత్రాలను అందజేయాలని పార్టీ పిలుపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో నిరుద్యోగ యువకులతో కలిసి జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువకులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ యువత అధ్యక్షుడు తమరాన శ్రీను, నర్సీపట్నం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిల్లడా శ్రీనివాసరావు, నాతవరం యూత్ అధ్యక్షుడు బండారు పైడినాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పుణ్యమంతుల స్వామి, గొలుగొండ మండలం యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అప్పలనాయుడు, నర్సీపట్నం రూరల్ మండలం యూత్ అధ్యక్షుడు దందిన నానాజీ, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాకిరెడ్డి నాగేంద్ర, నర్సీపట్నం మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు అల్లంపల్లి ఈశ్వరరావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రేవు రాధాకృష్ణ, మాకవరపాలెం యూత్ అధ్యక్షుడు రుత్తల రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రుత్తల వంశీ మరియు నర్సీపట్నం నియోజకవర్గం యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యంసాధ్యం

● డి.అర్వో.వై సత్య న్నారాయణ రావు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 21 :**పరిసరాల పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్య మని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్య న్నారాయణ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నందు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో డి.అర్వో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ కార్యక్రమం అనంతరం డి.అర్వో సబికులచే యోగా ఆవశ్యకతను చెప్పేలా స్వచ్ఛా%శీ%ద్రా ప్రతిజ్ఞ గావించారు అనంతరం డి.అర్వో మాట్లా డుతూ ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వచ్ఛంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాన్ని ఈ వారం యోగా డే సందర్భంగా యోగాంధ్ర అభివృద్ధి కోసం ప్రతి రోజు సమయం కేటాయిస్తామని ప్రతిజ్ఞ చేయిం చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య పథం లో నడిపేందుకు యోగా సహాయం చేస్తుందని నమ్ముతూ, నా తోటి వారికీ కూడా యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తానని ప్రతి ఒక్కరి తో ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా యోగాంధ్ర సమన్వయ అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రామ మరి యు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారు లతో పాటు కలెక్టరేట్ ఉద్యోగులు అంతా పెద్ద ఎత్తున పాల్గొని
ఈ కార్యక్రమం లో కలెక్టర్ కార్యాలయం భూ పరిపాలన, సమన్వయ, మేజిస్ట్రియల్ విభాగ లకు చెందిన సూపరింటెండెంట్లు పి.వి. రత్నం, ఎస్.ఎస్.వి .ఎస్ నాయుడు, రాజేశ్వరి, అధి కారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవధాన్యాలతోనే అధిక దిగుబడులు సాధ్యం.

● యూనిట్ ఇన్చార్జి కమ్మిడి భూషణ్ రావు.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 21.పెన్ పవర్.**మండలం లో చెముడుగూడ పంచాయతి అడ్డం గూడ ఆర్.ఎస్.కె లో శనివారం నాడు రైతులకు పిఎండిఎష్ నవధాన్యాల విత్తనాలును యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్. మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ చైతన్య ఆధ్వర్యంలో రైతులకు పంపిడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిమిడి భూషణ్ రావు మాట్లాడుతూ. ఒక ఎకరాకు 18 నుండి 30 రకాలు విత్తనాలు. అలాగే 18 నుండి 25 కేజీలు పొలాల్లో వేసుకోవాలని ఆయన అన్నారు. ఇందులో ఆకుకూరలు.పప్పు దినుసుల. నూనె జాతులు.సుగంధ ద్రవ్యాలు.తీగ జాతులు.చిరుధాన్యాలు. మొదలగు విత్తనాలు పొలంలో వేసిన 45 రోజుల్లో మొక్క పెరుగుదల రావడంతో దమ్ములో కలియదున్నాలి. దీనివలన భూమి సారవంతం పెరిగి.వానపాములు ఉత్పత్తి చెంది మంచి దిగుబడులు రావడానికి ఆస్కారం ఉందిని దుబ్బులు వెన్నులో గింజలు నాణ్యత పెరిగి అలాగే అధిక పంట దిగుబడి రావడం జరుగుతుందని బుషణరావు రైతులతో అన్నారు.పొలములో ఈ విత్తనాలు వేసిన 25 రోజులు లేదా 30 రోజుల్లో ఆకుకూరలు కొన్ని రకాలైన కూరగాయలు తీసుకొని మిగిలిన వ్యర్థాలని పొలంలో జీలుగులు.పిల్లి పెసర.కట్టినము వీటితో కలియ దున్నాలి ఈ పద్ధతిని అందరు రైతులు పాటిస్తే అధిక దిగుబడును ఇచ్చే అవకాశం ఉందని అలాగే రసాయనకి ఎరువులు పురుగు మందులు రైతులు వాటి జోలికి వెళ్ళవలసిన అవసరము లేదని అన్నారు.దీని వలన రైతు ఖర్చు తగ్గి అధిక లాభం పొందవచ్చుని.అందుకే ప్రతి రైతు ప్రతి గ్రామంలో ఈ నవధాన్యాలు విత్తనాలను వేసుకొని.యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి సరోజినీ పద్మ మరియు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "యోగాంధ్ర ప(పా)ట్లు"







- నాయకుల అత్యుత్సాహం
- పోటీ'పడ్డా' ఐదులక్షల పోటీ నగదు ప్రకటన
- యోగా మ్యాట్,టీ షర్టు అల్పాహారాలకై తోపులాట
- ఏర్పాట్లు చేయలేనప్పుడు మమ్మల్ని ఎందుకు పిలవడం మహిళల ఆగ్రహం
- పలు బ్లాకులవద్ద క్రికెట్ స్టేడియం పలు ప్రాంతాలలో యోగ మ్యాచ్ టీ షర్ట్, అల్పాహారాలకై తోపులాట

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 21:**ఎన్నో రోజులుగా ప్రచారాలు అవగాహన సదస్సులు అవగాహన ర్యాలీలు, ప్రభుత్వ పనులను ప్రక్కన పెట్టి ప్రపంచ రికార్డు సాధించేందుకు అహర్నిశలు కృషిచేసిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది,ఆర్పీలు అధికారులు మహిళా సంఘాలు ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా నిర్వహించే గిన్నిస్ బుక్ రికార్డు సాధించి దేశ రాష్ట్ర నగర్ కీర్తిని ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు తెలియజేసేందుకు పడిన కష్టం ఫలించింది.కానీ కొన్ని ప్రాంతాలలో ప్రజలను తరలించిన సమయంలో వారికి సరైన సదుపాయాలు కల్పించడం టీ షర్టులు మ్యాట్లు ఇతర ఆహార పానీయాలు సమకూర్చడంలో జన సంద్రం తాకిడిని తట్టుకోలేని సిబ్బంది ఏర్పాట్లు విషయంలో చేతులెత్తేశారు.

యోగాంధ్ర ప్రాంతానికి తరలివచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రజా నాయకులు అధికారులు వసతులు కల్పించలేకపోయారని తరలి వచ్చిన ప్రజలకు సౌకర్యం కనిపించడంలో అధికారులు విఫలమయ్యారని ఆమాత్రం దానికి మమ్మల్ని ఇక్కడికి తీసుకుని రావడం దేనికని ఇన్ని రోజుల నుంచి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం దేనికని ప్రజలు గోడు వినేవారు లేకపోవడం ఈ తోపులాటకు ప్రధాన కారణం అయిందని యోగ ఇంద్రకృత తరలివచ్చిన మాకు నిరోత్సాహాన్ని మిగిల్చారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి మాట్లాడుతుండగానే ప్రజలు బ్లాక్ లో నుండి తరలి వెళ్ళిపోగా మిగిలిన వారు చివరి వరకు ఉండి యోగాసనాల కార్యక్రమాన్ని పూర్తి చేశారు.





## ఏజెన్సీ ప్రాంతంలో యోగ డే కార్యక్రమాలు. విజయవంతం.







**గుమ్మలక్ష్మీపురం జూన్ 21. పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండల పరిది పంచాయితీల లో గల రేగిడి.చింతలపాడు.రాయగడ జమ్ము.గద్దరజొల్ల.బీరువాడ. వనకాబడి.గ్రామాలలో శనివారం నాడు అంతర్జాతీయ యోగ డే కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు మాట్లాడుతూ. ఈ యోగ డే సందర్భంగా యోగ మెడిటేషన్ వంటివి చేయడం వలన మనసుకు ఉత్సాహాన్ని ఉల్లాసాని ఇస్తుంది మనిషి ఆనందంగా ఉండాలి అంటే యోగా క్రమముతప్పకుండా ప్రతి వ్యక్తి యోగాసనం అలాగే మెడిటేషన్ చేయాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి యోగాంధ్రా కార్యక్రమం చాలా బాగుందని ఈ యోగా డే సందర్భంగా ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పిల్లలు పెద్దలు అలాగే వృద్ధులు పాల్గొన్నారు. మరియు పంచాయతీ పరిధిలోగల సచివాలయం సిబ్బంది అలాగే అంగన్వాడి.ఆశ వర్కర్లు మరియు యువత ఉపాదా హామీ సిబ్బంది ఎంపీటీసీలు అలాగే సర్పంచులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సింహాచలంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, దేవస్థానం పరిపాలన భవనం ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఇఓ వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక విశాఖపట్నంలో విజయవంతంగా జరిగింది. ఇందులో భాగంగా సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆదేశాలతో శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు జరిగిన ఈ వేడుకల్లో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, నక్కాన ఆనందకుమార్, పర్యవేక్షణ అధికారి సత్య వాణి ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం ఆలయ ఉద్యోగులు, వేద విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై యోగా దినోత్సవ సమ్మేళనానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అద్భుతంగా సాగిన యోగాంధ్ర కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఉద్యోగులు విద్యార్థులు భాగస్వామ్యం కావడం విశేషం. వేద పాఠశాల చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, అంతా పాల్గొని, యోగా గురువులు శ్రీదేవి వర్మ సూచనల మేరకు పలు రకాల యోగాసనాలను అభ్యసించారు. అత్యంత ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో ఆలయ సహాయకార్య నిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని, యోగా విశిష్టతను చెప్పారు. శిక్షకుల సూచనలను అనుసరిస్తూ వివిధ రకాల యోగాసనాలను వేశారు. యోగాంధ్ర వేదిక వద్దకు ఉదయం 7.00 గంటలకే చేరుకుని పలు రకాల యోగాసనాలను దాదాపు ఒక గంటపాటు అభ్యసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పలు రకాల యోగసనాలను అభ్యసిస్తూ ప్రపంచ యోగా దినోత్సవ సమ్మేళనానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. యోగాసనాలు పూర్తయిన తర్వాత విద్యార్థులంతా కరతాళధ్వనులతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న పూర్వపు కమిషనర్ సుందర్ కుమార్





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి పూర్వపు కమిషనర్, పి. సుందర్ కుమార్ దర్శించుకున్నారు. శనివారం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ పూర్వపు కమిషనర్, పి. సుందర్ కుమార్ ని ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి ఆలయ డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎస్ రాధ స్వామివారి జ్ఞాపిక మరియు ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పూసర్ల వెంకట సింధు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామి వారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎస్.రాధా స్వామివారి పటం, ప్రసాదాలను అందజేశారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**అరకులోయ పెన్ పవర్ 21:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ జాతీయ సేవ పథకం మరియు విశాఖపట్నం మై భారత్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతతను పెంపొందించేదే యోగ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) వ్యవస్థాపకులు బొబ్బిలి రామకృష్ణ పర్యవేక్షణలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ప్రభుత్వ ప్రోటోకాల్ కు అనుగుణంగా వివిధ ఆసనాలను, ప్రాణాయామం, ధ్యానం చేశారు.ఈ సందర్భంగా యోగ శిక్షకులు రామకృష్ణ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక ధృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ పి. నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి 2025 యోగా థీమ్ అయిన యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ గురించి తెలియజేశారు. కళాశాలల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.కొండబాబు అధ్యాపకులు ఎల్.ఎస్.గణేష్ , బి.లచ్చన్న, ఎస్.రాజు, ఎస్. అప్పారావు, ఎస్.సోంబాబు, కె సునీల్ కుమర్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మై భారత్ వారు అందించిన సర్టిఫికెట్లను విద్యార్థులకు అందించారు. యోగా మాస్టర్ ట్రైనర్ రామకృష్ణ గారిని దుస్సాలువతో సత్కరించి మొమెంటొ బహుకరించారు.

# నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతి ఇచ్చారు.

## నేత్రపర్వంగా శ్రీ నృసింహస్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 21 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడసేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ట్రాఫిక్ నియంత్రణ, భద్రతాపై పోలీసులు అహర్నిశలు శ్రమించారు





**పోలీసులకు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా**

**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 21 :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశాఖపట్నంలో నిర్వహించిన యోగాంధ్ర - 2025 కార్యక్రమం ఎంతో వైభవంగా, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరై యోగా చేసి, ప్రజలకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన విద్యార్థులు, ప్రజలు కూడా యోగా అభ్యాసంలో పాల్గొన్నారు. ఈ స్థాయి గొప్ప కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా వ్యవస్థాపనలో పోలీసులు అహర్నిశలు శ్రమించారు. ఈ క్రమంలో నిర్వాహక బాధ్యతలు నిబద్ధతతో నిర్వర్తించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.





# జీవదిశగా మార్పుకు యోగమే మార్గం







- **చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి గారు**
- **సర్పంచ్ దూరియా పుష్పలత**

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 21:-**చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు విద్యార్థులతో కలిసి నిర్వహించిన యోగాదినోత్సవం పురస్కరించుకొని ప్రస్తుత ఆధునిక బిజీ ప్రపంచంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ ఒక్కటే సాధనమని చింతపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు వేసినారు ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో మనిషి జీవితం బిజీ అయిపోయిందని గంట పాటు కూడా వ్యాయామం చేయలేని పరిస్థితి ఏర్పడిందని అందుకే మనమంతా అనారోగ్యానికి గురవుతున్నామని దాని నుంచి బయటపడడానికి యోగ ఒకటే ప్రత్యేక ఆయుధమని ఆమె పేర్కొన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, దృఢమైన ఆలోచనలు ఏర్పడతాయని పేర్కొన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉంటేనే లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచం మొత్తం యోగ వైపే నడుస్తుందని అందుకే యోగాను మన జీవన గమనంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఆమె సూచించారు. 170 దేశాలు యోగాను ప్రత్యేక సాధనంగా చూస్తుండటం బట్టే దాని ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలని అన్నారు మండల పరిషత్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పర్యావరణ పరిరక్షణను ఆకర్షణీయంగా తీర్చి పచ్చదనంతో పరిమళించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, మండల పరిషత్ విస్తరణాధికారి ఎస్టీ రామారావు, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర రావు, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి బొలేం లక్ష్మి కుమార్, సచివాలయ సిబ్బంది బి. సింహాచలం, వి. ఆమని రాజ్, జి. మంజులవాణి, కూటమి నాయకులు, మహిళా మండల సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చింతపల్లి కింగ్స్ ఆర్మీ పాఠశాలలో యోగా దినోత్సవం వైభవం

- విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆసన విన్యాసాలు
- చైర్మన్ డెన్నీ ఇజ్రాయిల్






**చింతపల్లి పెన్ పవర్ జూన్ 21:-** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న చింతపల్లిలోని కింగ్స్ ఆర్మీ పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. పాఠశాల చైర్మన్ డెన్నీ ఇజ్రాయిల్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల ఆసనాలను ప్రదర్శించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో ఈ సందర్భంగా తెలియజేస్తూ, విద్యార్థులకు ఆసనాల ప్రాముఖ్యతను వివరించారు. చైర్మన్ డెన్నీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ, ప్రస్తుత జీవనశైలిలో యోగా అంతర్భాగం కావాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యే రీతిలో చెప్పారు. విద్యార్థులు చిన్నతనం నుంచే యోగాను అలవర్చుకోవడం వల్ల ఏకాగ్రత పెరిగి, చదువులో మరింత రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర బోధనా సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# చింతపల్లిలో దుకాణాల ముందు నిర్లక్ష్యంగా వాహనాల భారీగా ట్రాఫిక్

**యజమానుల నిర్లక్ష్యంతో సమస్య తీవ్రం.**




**చింతపల్లిపెన్ పవర్ జూన్ 21:** చింతపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ లేకపోవడం, మోటారు వాహనాల తీవ్ర రాకపోకల మధ్య ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో వాహనాల నిలిపివేత వల్ల ప్రధాన రహదారి పూర్తిగా స్థంభించి, ప్రయాణికులు, స్థానిక వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. శనివారం మధ్యాహ్నం బస్టాండ్ సమీపంలో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. భారీ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు అన్నీ ఒకేసారి రోడ్డుపై పోటీ పడటంతో రోడ్డు ముసలిపోయింది. ముఖ్యంగా ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణాల యజమానులు తమ దుకాణాల ముందు ప్రైవేట్ వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. కొంతమంది వాహనదారుల అవగాహన లోపం కూడా ట్రాఫిక్ నిలిచిపోవడానికి కారణమవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు సంబంధిత అధికారుల తక్షణ దృష్టిని కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు విస్తరణతోపాటు పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యాపార ప్రాంతాల్లో నియంత్రిత పార్కింగ్ విధానాలు, సుగమమైన వాహన రాకపోకల కోసం ప్రత్యేక పథకాలు అమలుచేయాలని సూచిస్తున్నారు. లేకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని హెచ్చరిస్తున్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన యోగాంధ్ర







## హర్షం వ్యక్తం చేసిన13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 21:** ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా తూర్పు నియోజకవర్గం 9 నుండి 13 వార్డుల ప్రజాప్రతినిధులు ఇన్చార్జ్ మంత్రులకు, జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ జీవీఎంసీ అధికారులకు, విద్యుత్ త్రాగునీరు, ఆశ వర్కర్ నాయకులకు కార్యకర్తలకు సచివాలయ సిబ్బందికి, మహిళా సంఘాలు ఆర్ పి లకు పారిశుద్ధ కార్మికులకు యోగాంధ్ర కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వార్డు కార్పొరేటర్ సత్యనారాయణ.వార్డు అధ్యక్షుడు పోత్ర కొండ ధర్మారావు వార్డు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# తప్పుడు స్టేట్‌మెంట్‌తో అక్రమ కేసు నమోదు

- నన్ను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారు
- ఇది కూటమి ప్రభుత్వ మరో డైవర్షన్ వ్యవహారం
- తప్పుడు, అక్రమ కేసుపై న్యాయ పోరాటం చేస్తాం
- గజ్జల సుధీర్ భార్గవరెడ్డి స్పష్టీకరణ
- వైయస్ జగన్ రెంటపాళ్ల పర్యటనకు విశేష స్పందన
- వేలాదిగా కదిలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- ఎక్కడా తరలింపు లేదు. అంతా స్వచ్ఛందంగా వచ్చారు
- దీంతో దిక్కు తోచని స్థితిలో టీడీపీ కూటమి ప్రభుత్వం
- అందుకు ఎప్పటిలాగే యథావిధిగా డైవర్షన్ పాలిటిక్స్
- గజ్జల సుధీర్ భార్గవరెడ్డి వెల్లడి
- అందుకే సినిమా డైలాగ్ ఫ్లెక్సీపై లేని వివాదం సృష్టి
- అది ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీ కార్యకర్త
- అరెస్టు చేసి రెండురోజుల పాటు నిర్బంధించారు
- బెదిరించి అక్రమ స్టేట్‌మెంట్‌తో నాపై కేసు నమోదు
- ఆ విధంగా నన్ను నియంత్రించాలని చూస్తున్నారు
- అలా జగన్‌గారిని ఇబ్బంది పెట్టాలనేదే ప్రభుత్వ లక్ష్యం
- వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి.

**తాడేపల్లి: పెన్ పవర్ జూన్ 21:-** టీడీపీ నాయకులు, పోలీసుల తీవ్ర వేధింపునకు గురై ఆత్మహత్య చేసుకున్న పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు చెందిన కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన శ్రీ వైయస్ జగన్ పర్యటనపైనా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని వైయస్ఆర్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి తెలిపారు. ఆ దిశలోనే సినిమా డైలాగ్‌తో ఫ్లెక్సీపై లేని వివాదాన్ని సృష్టించి, జగన్‌గారిని నిందించడంతో పాటు, తనపై అక్రమ కేసు నమోదు చేశారని పార్టీ కేంద్ర కార్యాలయంలో సుధీర్ భార్గవరెడ్డి మీడియాకు వివరించారు.
మీడియాతో ఆయన ఇంకా ఏమన్నారంటే..:

**డైవర్షన్ కుట్ర:**

వృత్తిరీత్యా ఆర్థోపెడిక్ సర్జన్‌ను నేను. జగన్‌గారిపై అభిమానంతో రాజకీయాల్లోకి వచ్చాను. నాకు షార్ట్ కట్స్ తెలియవు. జగన్‌గారి రెంటపాళ్ల పర్యటన కోసం మేము ఏ ప్రత్యేక ఏర్పాట్లూ చేయలేదు. అంతా స్వచ్ఛందంగా కదిలివచ్చారు. పోలీసులు ఎంత నియంత్రించాలని చూసినా వారు ఎక్కడా ఆగిపోలేదు. ఫలితంగా వచ్చే వారిని అదుపు చేయలేక ఒక దశలో పోలీసులు కూడా చేతులెత్తేశారు.

జగన్‌గారి పర్యటన గ్రాండ్ సక్సెస్ అని తేలడంతో, కూటమి ప్రభుత్వం ఎప్పటిలాగే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీసింది. ఒక సినిమా డైలాగ్‌తో కూడిన ఫ్లెక్సీపై లేని వివాదాన్ని సృష్టించింది. నిజానికి అన్ని వేల మంది, ఎన్నో ఇతర ఫ్లెక్సీల మధ్య కేవలం ఆ ఫ్లెక్సీని మాత్రమే హైలైట్ చేస్తూ, దానిపై ఉన్న మాటల (సినిమా డైలాగ్‌లు)ను జగన్‌గారికి ఆపాదిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం, వారి అనుకూల మీడియా విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. నిజానికి ఆ ఫ్లెక్సీ పట్టుకుంది తెలుగుదేశం పార్టీ కార్యకర్త. అతడికి ఆ పార్టీ సభ్యత్వం కూడా ఉంది. ఆ వివరాలన్నీ బయటకు వచ్చాయి. అయినా దాన్ని (ఫ్లెక్సీ) సాకుగా చూపి, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, కుట్రకు తెర తీశారు.

**అక్రమ కేసు నమోదు:**

రెంటపాళ్లలో వైయస్ జగన్ పర్యటించిన రోజు (18వ తేదీ, బుధవారం) అర్ధరాత్రే ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తీవ్ర బెదిరింపులకు గురి చేశారు. మర్నాడు (19వ తేదీ) స్టేషన్‌కు వెళ్లిన ఆ కుటుంబ సభ్యులకు కూడా యువకుడిని చూపలేదు. వారితో కలవనీయలేదు. దీంతో అతడి భార్య పోలీస్ స్టేషన్ వద్ద తన వేదన వ్యక్తం చేసింది.
(అంటూ ఆరోజు ఆమె మాటల వీడియోను మీడియాకు చూపారు)

స్టేషన్‌లో ఆ యువకుడికి దాదాపు రెండు రోజులు నిర్బంధించిన పోలీసులు తీవ్రంగా బెదిరించి, స్టేట్‌మెంట్ తీసుకుని, ఆ ఎఫ్ఐఆర్‌లో నా పేరు నమోదు చేశారు. అలా నా మీద అక్రమ కేసు పెట్టారు. ఈ విధంగా నన్ను వేధించి, నన్ను రాజకీయాలకు దూరం చేయాలని చూస్తున్నారు. ఇది పూర్తిగా తప్పుడు కేసు. అక్రమ కేసు. వేధించడం కోసమే పెట్టిన కేసు. జగన్‌గారి ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక, ప్రజల దృష్టి మళ్లించడం కోసం చేసిన డైవర్షన్ వ్యవహారం. కేవలం కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని, తమకు కోర్టులపై పూర్తి నమ్మకం ఉందని గజ్జల సుధీర్ భార్గవరెడ్డి వివరించారు.

# హామీల అమలుపై చంద్రబాబు సమాధానం చెప్పాల్సిందే

- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్
- హామీలపై సంతకాలు చేసి ప్రజలకు బాండ్లు ఇచ్చింది వాస్తవం కాదా?
- జూన్ 2024 నుంచి అమలు చేస్తామన్నది నిజం కాదా?
- వాటి గురించి ప్రశ్నిస్తే తాట తీస్తానంటారా?
- చంద్రబాబు తాను ప్రజలకు జవాబుదారీనని మరిచిపోయారు
- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం
- డెయిలీ సీరియల్‌లా లిక్కర్ స్కాం బేతాళ కథలు
- అయిదేళ్ళ పాటు దీనిని కొనసాగించాలన్నదే వారి లక్ష్యం
- ఎల్లో మీడియా ద్వారా రోజుకో కొత్త కథనం రాయిస్తున్నారు
- 2014-19లో రూ.5వేల కోట్ల లిక్కర్ స్కాం సూత్రధారి చంద్రబాబే
- ఆధారాలతో సహా దొరికిపోయి నేడు ఎదురుదాడి
- మండిపడ్డ సజ్జల రామకృష్ణారెడ్డి
- తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి

**తాడేపల్లి: పెన్ పవర్ జూన్ 21:-** ఎన్నికలకు ముందు ప్రతి కుటుంబానికి వారి కుటుంబసభ్యుల పేరుతో పథకాల ద్వారా ఎంతెంత మొత్తం ఇస్తారో హామీ ఇస్తూ సంతకాలు చేసి ఇచ్చిన బాండ్‌లపై చంద్రబాబు ఖచ్చితంగా ప్రజలకు సమాధానం చెప్పాలని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దీనిపై వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ప్రశ్నిస్తే, సీఎం చంద్రబాబు తాటతీస్తానంటూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో సీఎంగా ఉన్న తాను ప్రజలకు జవాబుదారీననే విషయాన్ని చంద్రబాబు మరిచిపోయారా అని మండిపడ్డారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

వైయస్ జగన్ ఇటీవల మీడియా సమావేశంలో ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు వేశారు. అన్ని ఆధారాలతో సహా మాట్లాడారు. వాటికి బదులివ్వకుండా సినిమా డైలాగ్‌కు సంబంధించిన రప్పా...రప్పా అనే అంశంపై మాత్రం స్పందించారు. తనను ప్రజలు మాత్రమే అడగాలి, వైయస్ఆర్‌సీపీ అడిగితే తాట తీస్తాను అని చంద్రబాబు మాట్లాడారు. చంద్రబాబును ప్రజలు వచ్చి అడిగేందుకు అవకాశం కల్పిస్తారా? మీరు చేయని వాటిని ప్రతిపక్షం తన బాధ్యతగా అడుగుతుంది. దానికి సమాధానం చెప్పాలిన బాధ్యత చంద్రబాబుకు లేదా? అంతేకానీ తాట తీస్తానంటూ ఎలా మాట్లాడతారు? అంతకు ముందు భూస్థాపితం చేస్తానంటూ బెదిరించారు. వైయస్ జగన్ ప్రశ్నలకు చంద్రబాబు వద్ద సమాధానాలు లేవు.

**పథకాల ష్యూరిటీకి గ్యారెంటీ ఏదీ?**

ఎన్నికలు ముందు ఇంటింటికి వెళ్ళి మూడు రకాలుగా మోసం చేశారు. సంతకం, డేట్‌తో సహా ఒక బాండ్ రూపంలో ప్రజలకు తన హామీలపై పత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ' పేరుతో ఓటర్ల ఇంటికి వెళ్ళి వారి పేరుతో డిజిటల్ సంతకాలు పెట్టి మరీ గ్యారెంటీ పత్రాలను అందించారు. ఇందులో ఆ ఇంట్లోని కుటుంబసభ్యులు ఎంత మంది, వారిలో ఎవరెవరికి ఏఏ స్కీంలు వస్తాయి, అయిదేళ్ళలో వారికి అందించే మొత్తం ఎంత అనే వివరాలతో సహా పత్రాలను అందించారు. ఓటర్లకు ఈ మేరకు క్యూఆర్ కోడ్‌తో సహా ఉన్న కార్డ్‌లను కూడా అందించారు. వీటిని చూపించి ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన బాండ్‌ల్లోనే జూన్ 2024 నుంచి ఈ అన్ని పథకాలు వర్తిస్తాయి, ఆ సొమ్ము అందచేస్తామని గ్యారెంటీ ఇచ్చారు, ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత వైయస్ఆర్‌సీపీ అమలు చేసిన పథకాలను కూడా అర్థాంతరంగా ఎందుకు నిలిపివేశారని అడిగారు.

**ప్రజలను డైవర్ట్ చేసేందుకే లిక్కర్ స్కాం సృష్టి**

చంద్రబాబు హామీల అమలుపై సమాధానం చెప్పలేక, లేని స్కామ్‌లను సృష్టించి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారు. దానిలో భాగంగానే లిక్కర్ స్కామ్ అనే బేతాళకథను సృష్టించారు. 371 కోట్ల పేజీల డేటాను డిలీట్ చేశారని, అయినా కూడా మేం సమాచారం సేకరించామని చెప్పుకున్నారు. రూ.3 వేల కోట్ల లిక్కర్ స్కామ్ అంటూ మాట్లాడుతున్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా స్కామ్ జరగని విధానంలో, అత్యంత పారదర్శకంగా జరిగిన పాలసీలో అక్రమాలు ఎలా జరుగుతాయి? అటు లిక్కర్ వ్యాపారులకు రావాల్సిన లాభాలు కూడా కొత్త పాలసీ వల్ల తగ్గాయి, అలాగే కొత్తగా ఏ ఒక్కరికీ అనుమతులు కూడా ఇవ్వలేదు. అలాంటప్పుడు ఎవరు ముడుపులు ఇస్తారు? కసిరెడ్డి రాజ్‌కు ఉన్న ఆస్తులన్నీ కూడా లిక్కర్ స్కామ్ ద్వారా సంపాధించినవేనని అంటారు, ఈ జరగని స్కామ్ నుంచి సంపాధించిన సొమ్ముతో టాంజానియాలో ఫ్యాక్టరీలు పెడుతున్నారంటూ కథ మీద కథ అల్లుకుంటూ పోతున్నారు. నారా లోకేష్ ఇటీవల అమెరికా వెళ్ళి వచ్చారు. పలువురిని కలిసి వచ్చారు. హెరిటేజ్, నిర్వాణ ఇలా ఆయన పెట్టిన కంపెనీలకు కూడా ఏదో చేసుకుంటూ వెళ్ళాడని ఎవరో అంటారు. ఆయన గన్‌మెన్లను బెదిరించి వారితో ఆ మేరకు స్టేట్‌మెంట్లు రాసుకుని అవినీతి జరిగిపోయిందంటూ ఒక కథ అల్లవచ్చు కదా? ఏదైనా ఆరోపణలు చేసేటప్పుడు దానికి కూడా ఒక హేతుబద్దత ఉండాలి. కానీ కూటమి ప్రభుత్వం చెబుతున్నది చూస్తుంటే, లిక్కర్ స్కామ్ ద్వారా ఆర్జించిన దానితో ఎన్నికల్లో పంచారని ఒక వైపు చెబుతున్నారు, మరోవైపు విదేశాల్లో ఫ్యాక్టరీలు పెట్టారని అంటున్నారు, కసిరెడ్డి ఆస్తులను కొన్నాడని ఇంకోవైపు చూపుతున్నారు. దీనికి అసలు తలాతోకా ఉందా? ఇంత స్కామ్ జరిగితే కార్పోరేషన్‌లో పనిచేసిన అధికారులను ఎలా వదిలేశారు?

**బేతాళ కథల్లో ఇంకా ఎన్ని పాత్రలు వస్తాయో**

చంద్రబాబు ధీమా ఏమిటీ అంటే ఈ రోజు మాట్లాడినది రేపు ప్రజలు మరిచిపోతుంటారు, డెయిలీ సీరియల్ మాదిరిగా లిక్కర్ స్కామ్‌ను నడపాలని అనుకుంటున్నారు. దీనిలో ఇంకా ఎన్ని పాత్రలు వస్తాయో తెలియదు. నిజంగా వైయస్ జగన్ కు ఉన్నంత నిబద్దత చంద్రబాబుకు ఉంటే పథకాల అమలుకు సంబంధించిన వార్తలు పత్రికల్లో పతాక శీర్షికలతో వస్తాయి. కానీ ఏడాది చంద్రబాబు పాలనలో డొల్ల తప్ప ఏమీ లేదు. రూ.1.59 లక్ష కోట్ల అప్పులు మాత్రం చేశారు. ప్రజలకు చేసింది ఏమీ లేదు. అందుకే పత్రికల్లో వస్తున్న బ్యానర్లు బేతాళకథ లిక్కర్ స్కామ్‌కు సంబంధించినవే. అసలైన లిక్కర్ స్కామ్ అంటే 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన అవినీతి, దానిని అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తూ నమోదు చేసిన కేసు. ఏడాదికి రూ.1300 కోట్లు ప్రివిలైజ్ ఫీజులను ఎటువంటి రిప్రజెంటేషన్స్ రాకుండానే ముందుగానే రద్దు చేశాడు. తరువాత తాను చేసిన తప్పును గుర్తించి అసోసియేషన్ల నుంచి రిప్రజెంటేషన్స్ తీసుకున్నారు. అయిదేళ్ళకు గానూ దాదాపు రూ.5000 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. కేవలం నాలుగైదు కంపెనీలే మొత్తం మద్యంను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. అలాగే మద్యం సిండికేట్‌ను ప్రోత్సహించారు. ఆ స్కామ్‌ను నీరుగార్చేందుకు కొత్తగా బేతాళకథగా లిక్కర్ స్కామ్‌ను తెరమీదికి తీసుకువచ్చారు. చంద్రబాబుకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతిలో రోజూ డెయిలీ సీరియల్ మాదిరిగా వార్తలను వండివారుస్తున్నారు. ప్రజలు విసిగేసి ఆ పత్రికలను ఆపేస్తే తప్ప, రోజూ మొహం మీద గుద్దినట్లుగా ఇవే తప్పుడు వార్తలను ప్రచురిస్తూనే ఉంటారు.

**ఈవెంట్లతో కాలం గడిపేస్తున్నారు**

ప్రజల దృష్టిని మళ్ళించేందుకు మధ్యమధ్యలో యోగా, పోలవరం, అమరావతి శంకుస్థాపనలు అంటూ ఈవెంట్లను తీసుకువస్తుంటారు. ఈ సందర్భాల్లోనూ వైయస్ జగన్ గురించే మాట్లాడతారు. అధికారంలో ఉన్నాం, ప్రజలకు సమాధానం చెప్పాలనే ఆలోచన లేదు. డెబ్బై ఏళ్ళ వయస్సును అడ్డం పెట్టుకుని ప్రశ్నిస్తే తాటతీస్తాను అని చంద్రబాబు అంటారు, ఇక ఆయన కుమారుడు ఏదేదో మాట్లాడతారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ మధ్య అసలు కనిపించడం లేదు, ఫైనాన్స్ మంత్రి ఆర్థిక అంశాలు తప్ప అన్ని మాట్లాడతారు. తనను టీడీపీలో ఎవరూ పట్టించుకోవడం లేదని పాపం బుచ్చయ్యచౌదరి ఏకంగా వైయస్ జగన్ తల నరుకుతాను అని మాట్లాడతాడు. సత్తెనపల్లిలో ప్లకార్డ్ పట్టుకున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, వైయస్ఆర్‌సీపీ నాయకుడిపైన నెపాన్ని మోపే ప్రయత్నం చేస్తున్నారు. ఆ యువకుడు టీడీపీ కార్యకర్త అని చాలా స్పష్టంగా సభ్యత్వ కార్డు కనిపించినా సరే దానిని గురించి మాట్లాడరు. ఇప్పుడు యోగా అంటూ ప్రజలు హామీల గురించి అడగకుండా యోగనిద్రలో ఉండాలని సూచిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నించి తన ప్రశాంతతను భంగం కలిగించవద్దని కోరుతున్నారు. చంద్రబాబు తనను నేరుగా ప్రజలే ప్రశ్నించాలని అంటున్నారు. కాబట్టి ప్రజలు తమ వద్దకు వచ్చే టీడీపీ నాయకులకు గతంలో వారు ఇచ్చిన బాండ్‌లను చూపి, వడ్డీతో సహా వాటిని చెల్లించాలని కోరాలి.

**యోగా చేసే వారిలో కనిపించే ప్రశాంతత చంద్రబాబులో ఏదీ?**

చంద్రబాబు విశాఖపట్నంలో యోగా దినోత్సవంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిరోజూ ప్రాణాయామం, యోగాసనాలు చేస్తే, వారి మాటల్లో ప్రశాంతత, పరిపక్వత, స్థితప్రజ్ఞత కనిపిస్తాయి. కానీ చంద్రబాబులో మాత్రం ఇటువంటి లక్షణాలు ఏ మాత్రం లేవు. ఆయన ముఖంలో క్రూరత్వం, కుటిలత్వం, దబాయింపు, బుకాయింపు మాత్రమే కనిపిస్తున్నాయి. ప్రజల నుంచి వచ్చి, ప్రజానాయకుడిగా ఎదిగిన వ్యక్తి కాదు. మామ ఎన్టీఆర్ సృష్టించిన పార్టీని, అధికారాన్ని అడ్డదోవలో చేజిక్కించుకున్న నాయకుడు చంద్రబాబు. అందుకే ఆయనలో ఎప్పుడూ తాను ప్రజలకు బాధ్యుడిని అనే భావం కనిపించదు. ప్రజల తరుపున మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన ఎప్పుడూ సూటిగా సమాధానం చెప్పడు. ఆయన చేసేదంతా ఎదుటివారి మీదకు నెట్టేసే ఘనుడు. యోగా దినోత్సవం పేరుతో ఇంత డబ్బు వృధా చేసే బదులు రుషికొండ వంటి భవనాలు నిర్మించవచ్చు కదా అని ఎవరో అడిగితే దానిపై చంద్రబాబు క్లాస్ పీకేశాడు. మరోపక్క గంజాయి అమ్మితే తాట తీస్తాను అని అంటున్నాడు. వైజాగ్ వీధుల్లో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. కుప్పంలో మహిళ మీద జరిగిన దాష్టీకం వైయస్ జగన్ పుణ్యమే అంటూ అర్థం లేకుండా మాట్లాడుతున్నారు.

**ఈవెంట్ల మీద ఉన్న శ్రద్ద రైతుల మీద లేదు**

చంద్రబాబు తనకు ప్రచారం కల్పించే ఈవెంట్ల మీద ఉన్న శ్రద్ద రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న ప్రజలు, రైతుల మీద లేదు. రాష్ట్రంలో మద్దతుధర లభించక రైతులు అల్లాడుతున్నారు. ఇటీవలే వైయస్ జగన్ గుంటూరు మిర్చియార్డ్, పొదిలి పొగాకు వేలం కేంద్రాలకు వెళ్ళి రైతుల పక్షాన మాట్లాడారు. మిర్చి రైతులను వైయస్ జగన్ కలవగానే సీఎం చంద్రబాబు సీఎంకు లేఖ రాశారు.

# ఆక్స్ ఫర్డ్ లోఅంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు




**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

పట్టణంలోని పామూరు రోడ్డు నందు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ ఐఐటీ మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ ల ఆవరణలలో యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు అద్భుతమైన యోగాసనాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ తనువుని, మనసుని,ఆత్మను ఏకం చేసే ఒకేఒక్క సాధనం యోగ అని ప్రతి ఒక్కరు యోగా ను వారి నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

మండలంలోని కొంముడుసుపాలెం గ్రామంలో మందలపు లక్ష్మమ్మ ఇటీవల మరణించారు. శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాదాల రవి, గొంది నరసింహారావు, సోమినేని కొండలరావు, గొంది మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జేబీ కృష్ణాపురంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

### ఎంఈఓ రమణారెడ్డి

### పూర్వ విద్యార్థుల దాతృత్వం

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 21:**

బేస్తవారిపేట మండలంలోని జేబీ కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి శనివారం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కిష్టాపురం ప్రాథమిక పాఠశాలలో 2001 -2006 సంవత్సరములో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంతో నోట్ బుక్స్ ను కొనుగోలు చేసి పంపిణీ చేయించారు. పదివేల రూపాయలు విలువగల నోట్ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమణా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో జేబి కిష్టపురం సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, తిరుపతయ్య, ఆ పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయులు కప్పల కృష్ణయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటూరి రాజేష్ ఇంటి నిర్మాణం అద్భుతం

## పలువురు ఎమ్మెల్యేల కితాబు








**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఇంటి నిర్మాణం అద్భుతంగా ఉందని పలువురు ఎమ్మెల్యేలు రాజేష్ ను మెచ్చుకున్నారు. శుక్రవారం రాత్రి వలేటివారి పాలెం మండలం బడేవారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నూతన గృహాన్ని గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు,చిత్తూరు శాసనస సభ్యులు గురిజాల జగన్ మోహన్,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సందర్శించారు. ఎమ్మెల్యేలు కాసేపు ఇంటూరి రాజేష్ తో మాట్లాడి వెళ్లారు.

# కంచర్ల రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అధినేత, ప్రముఖ విద్యాదాత కంచర్ల రామయ్య మృతి పట్ల కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, రామయ్య భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆసుపత్రి నుంచి పూర్తిగా కోలుకుని వస్తారని ఆశించాం. కానీ ఇలా వస్తారని అసలు ఊహించలేదు. ఇది ఒక తీరనిలోటు అన్నారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రామయ్య కుమారులు శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే రామయ్య సతీమణిని కలసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకటరమణయ్య, సోమినేని రవీంద్ర, కొమ్మి ప్రవీణ్, తలతోటి మస్తాన్, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కంచర్ల రామయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు పెన్ పవర్, జూన్ 21:**

ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.


# రామయ్యకు నివాళులర్పించిన హైపర్ ఆది

**కందుకూరు పెన్ పవర్,జూన్ 21**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య భౌతికకాయానికి బుల్లితెర ఆర్టిస్ట్, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది నివాళులు అర్పించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న హైపర్ ఆది రామయ్య తో, కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. రామయ్య మరణ వార్త తనను ఎంతగానో బాధించిందని అన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఆది ధైర్యం చెప్పారు.



# శ్రీ గాయత్రీ లో ఘనంగా యోగాంధ్ర





**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

శ్రీ గాయత్రీ విద్యా సంస్థలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగాంధ్ర 2025% ప్రధాన క్యాంపస్ అయిన కందుకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్, శ్రీ గాయత్రీ ఐఐటీ మెడికల్ అకాడమీ, శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజ్ వంటి వివిధ శాఖల నుండి విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సంస్థల అధినేత రామకృష్ణ రావు హాజరై, శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మేనేజింగ్ డైరెక్టర్ భరద్వాజ్ , ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.వి. ఉషా చంద్రిక, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పి. గీత శ్రీనివాసరావు, జి1 క్యాంపస్ డీన్ పి. వెంకటేశ్వర్లు, జి2 క్యాంపస్ డీన్ ఐ. వెంకటేశ్వర్లు, ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. నీలు కుమారి పాల్గొని ఈ వేడుకకు మరింత మేళవింపు కలిగించారు. విద్యార్థులు, అధ్యాపకులు భారీ సంఖ్యలో పాల్గొని యోగా అభ్యాసం చేయడంతో ఈ కార్యక్రమం అద్భుత విజయవంతంగా జరిగింది. ఈ సదస్సు ద్వారా శిష్టాచారం, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి విలువలను యోగా ఎలా అభివృద్ధి చేస్తుందో వివరించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో ఉత్సాహభరితంగా సాగిన యోగాసనాలు.

కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు పర్యవేక్షణలో ప్రభుత్వ హైస్కూల్ హెడ్మాస్టర్ శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సాగిన యోగాసన కార్యక్రమాలు.






**కొమరోలు పెన్ పవర్ జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ ఆంధ్ర కార్యక్రమాల ముగింపు సందర్భంగా శనివారం ఉదయం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన యోగాసనాలు ఉత్సాభరితంగా సాగాయి. ప్రభుత్వం నిర్దేశించిన కాలమాన ప్రకారం శనివారం ఉదయం ఆరున్నర గంటలకు ప్రభుత్వ హై స్కూలు లో యోగాంధ్ర ముగింపు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఆ కార్యక్రమాలను కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు పర్యవేక్షణలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో సాగాయి ఆ కార్యక్రమానికి కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా హాజరైన ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు ,పలువురు సాధారణ ఉత్సాహవంతుల తో యోగా మాస్టర్లు జయరామయ్య పొట్టి సుబ్బారావు యోగాసనాలు వేసి సభికులతో వేయించి వారిని ఉత్సాహపరిచారు .ఆ కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరూ యోగ ఆసనాలను ఉత్సాహంగా వేశారు .యోగాసనాలు వేయటం వలన శారీరక ,మానసిక ఒత్తిడులను జయించవచ్చని, అంతేగాక సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా మాస్టర్లు జయరామయ్య ,పొట్టి సుబ్బారావులు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం కనీసం గంట పాటు యోగాసనాలు వేయటం అలవాటు చేసుకోవాలని కొమరోలు ప్రభుత్వ హై స్కూల్ హెడ్ మాస్టర్ శివ నాగేశ్వరరావు కోరారు. ఉదయం 6:30 నుంచి 7:30 గంటల వరకు గంట పాటు సాగిన యోగాసనాల కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి . ఆ కార్యక్రమాలలో ప్రభుత్వ హై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ,విశ్వరూపచారి తో పాటు పలువురు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వీఆర్వోలు పాండు హనీషా, రమణ రావు, విద్యార్థులు ,పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనికాళ్ళపల్లి పాఠశాలలో యోగాంధ్ర వేడుకలు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని ఆనికాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె భారతి ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ షేక్ షహేనాజ్, విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని, యోగ ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు అనంతరం విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షణ చేయాలని ఆకాక్షించారు తదుపరి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 21**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూపర్వైజర్ సునీత తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చెర్లోపాలెం అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలోని జనాభా ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య పర్యావరణ సమతుల్యత అని, పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడమే కాక వాటిని శ్రద్ధగా పరిరక్షించాలని అన్నారు . వాతావరణ ఉష్ణోగ్రతలు ఎక్కువైపోతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వస్తువులను కాని, కవర్లను కాని వినియోగించడం పూర్తిగా మానుకోవాలన్నారు .ఎక్కువగా మొక్కలు నాటి ఎక్కువ ఆక్సిజన్ ను అందించడం ద్వారా భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణమును అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ రమ, ఎంఎస్ కె సుమలత, ఏఎన్ఎం లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాయింట్ ఎల్ పిఎంగా ఉన్న సర్వే నెంబర్లను సింగిల్ ఎల్ పిఎంగా మార్చుకునేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

ఈనెల 30వ తేదీలోగా సింగిల్ ఎల్పీఎంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకోవాలి.

కొమరోలు తాసిల్దార్ జి .భాగ్యలక్ష్మి.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 21.**

ఈ సర్వే అయిన రెవెన్యూ భూములలో జాయింట్ ఎల్పియం (ల్యాండ్ పార్సల్ మ్యాప్) వలన రైతులు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు ల్యాండ్ ఎక్కువ చూపించడం వలన అనర్హులుగా అవుతున్నారని సదరు సమస్యను అధిగమి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హత సాధించేందుకు తమ జాయింట్ పార్సల్ మ్యాపును( ఎల్పిఎం) సింగిల్ ఎల్పీఎంగా మార్చుకొనుటకు ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకోవాలని కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి కోరారు .ఇటీవల కొమరోలు మండలంలోని జి మురాయి పల్లె, బ్రాహ్మణ పల్లె, సూరవారి పల్లె, వెన్నంపల్లి గ్రామాలలో రీ సర్వే నిర్వహించామని ఆమె తెలిపారు. రీ సర్వే జరిగిన నాలుగు గ్రామాల్లో కలిపి మొత్తం 115 జాయింట్ ఎల్పీఎం లో ఉన్నాయని తెలిపారు. రీ సర్వేలో పొందుపరిచిన జాయింట్ ఎల్పిఎం ల స్థానంలో వారి భుహక్కును ధ్రువీకరిస్తూ సింగిల్ ఎల్పియం నంబర్ కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆమె తెలిపారు. అందుకొరకు ప్రత్యేక ఆన్లైన్ సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు తాసిల్దారు తెలిపారు. ఎల్పిఎం విషయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సర్వే సిబ్బందికి పలు సూచనలు సలహాలు జారీ చేశామని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గ్రామ సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ కేవలం 50 రూపాయల రుసుము తీసుకొని జాయింట్ ఎల్పిఎం పట్టాల భూములను ఉచితంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేస్తారని ఆమె వివరించారు. ఈనెల 30వ తేదీ లోపు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. మండలంలోని రీ సర్వే జరిగిన నాలుగు గ్రామాలకు సంబంధించిన రైతులు జాయింట్ ఎల్పిఎంగా ఉన్న భూములను సింగిల్ ఎల్పీఎంగా ఆన్లైన్ సబ్ డివిజన్ చేయించుకునేందుకు ప్రభుత్వము సువర్ణ అవకాశం కల్పించిందని, కావున రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్లైన్ నందు సబ్ డివిజన్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే సింగిల్ ఎల్పిఎం ఆన్లైన్ సబ్ డివిజన్ చేస్తామని తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## సిపాని బజారులో యోగాంధ్ర




**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 21**

మార్కాపురం పట్టణంలోని సిఫాని బజార్ లో11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజేపి మార్కాపురం ఇంచార్జ్ పీవి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, షరీఫ్, పిచ్చయ్య, శ్రీను, జనసేన వీర మహిళలు, స్థానిక సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 5 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువకేసులు రాజీ చేసేవిధంగా అవగాహన కల్పించాలి

పోలీస్ అధికారులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ సూచన




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 21**

జులై 5 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించవలసినదిగా పోలీస్ అధికారులకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ తెలియజేశారు. తద్వారా విలువైన సమయ పాలన, ధనము ఆదా అవుతుందని తెలియజేసారు. రాజీమార్గమే రాజమార్గమని, ఇరు పార్టీలు ప్రశాంతంగా కలిసి ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర పోలీస్ అధికారులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని , మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలకు హాని కలుగుటవలన వారి కుటుంబ సభ్యులు వారిని కోల్పోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ , బేస్తవారిపేట యస్.ఐ. యస్.వి.రవీంద్రారెడ్డి , కంభం యస్.ఐ. బి.నరసింహారావు ,అర్ధవీడు యస్.ఐ. బి.సుదర్శన్ యాదవ్ , కోమరోలు యస్.ఐ. జె. నాగరాజు, రాచర్ల ఇంఛార్జి యస్.ఐ. పి.ఇమ్మానియేలు , గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ కె.చెన్నకేశవులు, కంభం ఎక్సయిజ్ హెడ్ కానిస్టేబుల్ జి.రంగారావు , గిద్దలూరు ఎక్సయిజ్ కానిస్టేబుల్ యస్.కె.ఆషాదుల్లా , గిద్దలూరు యూనియన్ బ్యాంక్ అధికారి జె.వి.జయ సాంబ ,బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ కె.నవీన్ కుమార్ , గిద్దలూరు ఆర్. ఐ. పి.ఆదినారాయణ , మున్సిపాలిటీ మేనేజర్ సి.స్నేహాలత ,టౌన్ ప్లానింగ్ అధికారి ఎన్. శాంతి ,గిద్దలూరు జూనియర్ టెలికం ఆఫీసర్ పి.రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనం ఇస్తే చర్యలు తప్పవు ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, వారి సిబ్బంది మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 35 మైనర్లు నడుపుతున్న ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద మైనర్లు, వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లకు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ప్రేమ, గారాబం ప్రాణాలు కంటే మించినవేమీ కాదని గుర్తుంచుకోవాలన్నారు. మైనర్లు వాహనం నడపటం చట్ట విరుద్ధమన్నారు. పిల్లల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ , సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అతి వేగంగా వాహనాలు నడపరాదని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని, మద్యం సేవించి వాహన నడపరాదన్నారు. ఈ కౌన్సిలింగ్ లో ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, ఆర్ ఎస్సై మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ ఆసనం కాదు ఆరోగ్యభద్రత

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు

యోగ మనపూర్వికుల ఆరోగ్య అనవాయితీ పాటిస్తే అందరికి ఆయుష్షు




**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 21**

యోగ అనేది ఒక ఆసనం కాదని మానవుని దైనందిన జీవితంలో ఒక భాగమని, యోగ చేయడం ద్వారా మానవుని ఆరోగ్యం బాగుపడటమే కాకుండా జీవన ప్రమాణంతో పాటు ఆయుష్షు పెరుగుతుందని టీడీపీ నియోజకఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిన్నిస్ బుక్ రీకార్డ్ లక్యంగా విశాఖలో యోగ దినోత్సవాన్ని అట్టాహాసంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ప్రతి మానవుని జీవితంలో యోగ నిత్యకృత్యంగా నిలవాలని, యోగ అనేది ఓ జీవన ఔనత్యంఅని అందరు పాటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి ఆరోగ్యాభద్రత కల్పించేందుకు కృషి చేస్తుందని. అందరు ఆరోగ్యాంగా ఉంటే రాష్ట్రా అభివృద్ధి సాధ్యమనిన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యుగులు. నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని యోగ ఆసనాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 21**

కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ యోగా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు,సచివాలయాల వద్ద యువత, మహిళలు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని యోగా చేస్తూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకున్నారు. యోగా శరీరానికి తేలిక, మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని శిక్షకులు తెలిపారు. ప్రాణాయామం, ధ్యానం, సూర్యనమస్కారాలు వంటి ప్రాథమిక ఆసనాలను ప్రజలకు పరిచయం చేసి రోజూ 30 నిమిషాలు యోగా చెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల డయాబెటిస్,బీపీ,ఒత్తిడి వంటి సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. అలాగే మానసిక స్థైర్యం ,ఏకాగ్రత కూడా పెరుగుతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యం : ఇందిరా రెడ్డి










**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 21**

ఆరోగ్యకర సంతోషకర సమాజ నిర్మాణం యోగా తో సాధ్యమని ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల చైర్ పర్సన్ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. శనివారం మార్కాపురం మండలం దరిమడుగు లోని ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేయడం వలన శారీరక మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. నవీన జీవన శైలి తో వచ్చే బీపీ, షుగర్ లాంటి అనారోగ్య రుగ్మతలకు దూరంగా ఉండవచ్చున్నారు. దీర్ఘ కాలిక జబ్బులు అదుపు లో ఉంటాయన్నారు. యోగాభ్యాసం వలన చెడు వ్యసనాలకు దూరం గా ఉండవచ్చున్నారు. యోగా ను దైనందిన జీవితం లో భాగం చేసుకుంటే విద్యార్దులు, యువత చురుకుగా చైతన్యంగా ఉంటారన్నారు. చదువు, వృతి లో అత్యుత్తమ ప్రతిభ పాటవాలు చూపగలరన్నారు. సంపూర్ణ ఆరోగ్యం యోగా తో సాధ్యమన్నారు. సమాజం ఆరోగ్యం గా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. విద్యార్థులు యోగా నేర్చుకునేందుకు ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ,ఉద్యాన కళాశాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, విద్యార్థులు, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ మాట్లాడుతూ ఏకాగ్రత, క్రమశిక్షణ,మంచి ఆలోచనలు, జ్ఞాపకశక్తి కలగాలంటే జీవితం లో యోగ ఒక భాగం కావాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం యోగాసనాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిజికల్ మాస్టర్ బండారు రవీంద్ర బాబు, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతిలో యోగా సంబరాలు






**కందుకూరు పెన్ పవర్, జూన్ 21**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత పాటు ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత - జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 21**

యోగా మానసిక ప్రశాంతతను తీసుకురావడమే కాకుండా, మంచి జీవనశైలిని అలవాటు చేసుకోవడంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా జైలు పర్యవేక్షణాధికారి పి వరుణారెడ్డి అన్నారు. ఒంగోలు లోని జిల్లా కారాగారం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జైలు పర్యవేక్షణాధికారి పి. వరుణా రెడ్డి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైదీలు జైలు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాభ్యాసం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను తెలియజేయడంలో, ఖైదీలలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. జైలులో నిర్వహించిన యోగా శిబిరంలో ప్రత్యేక యోగా గురువులు మార్గనిర్దేశనం చేశారు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు వంటి యోగా విధానాలను ఖైదీలు ఉత్సాహంగా పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు, పి.వరుణా రెడ్డి, జైలు పర్యవేక్షణాధికారి, మజ్జి అప్పల నాయుడు, జైలర్, కె.యలమందయ్య, డిప్యూటీ జైలర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే మంచి ఆరోగ్యాన్ని - కందుల రామిరెడ్డి







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 21**

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం వలన ఆరోగ్యాన్ని అలవర్చుకోవచ్చని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కాపురంలోని నాయుడుబజార్ లో యోగ డే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్థానికులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఒక ఆధ్యాత్మిక శారీరక సాధనం లాంటిది అన్నారు. ఇది శరీరము మనసు శ్వాసను కలిపి మొత్తం ఆరోగ్యం శ్రేయస్సును పెంపొందించడం పై దృష్టి సారిస్తుంది అన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రోగాలు తగ్గుతాయని మానసిక ఒత్తిడి దూరం అవుతుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానికులు,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ 11,50,640

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 21**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 11,50,640 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం ద్వారా 9,150 కుంకుమార్చన ద్వారా 22,040, వివాహాలు ద్వారా4,000 తలనీలాలు 61,975, వాహన పూజలు ద్వారా 5,840వచ్చింది. 4,277మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. వారి నుంచి 4,27,700 ఆదాయం వచ్చింది. స్థల పురాణ పుస్తకాల అమ్మకం ద్వారా 760 రూములు అద్దెల ద్వారా 33,410 కవర్లు అమ్మకం ద్వారా 8100 లడ్డు ప్రసాదం ద్వారా2,45,940 అన్నదాన విరాళాల ద్వారా 3,15,215 ఇతర విరాళాల ద్వారా 16,510 ఆదాయం వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోవిలంపాడులో యోగాంధ్ర కార్యక్రమం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను పాఠశాల సిబ్బంది సచివాలయ సిబ్బంది ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు యోగాసనాలు చేశారు పలువురు యోగా గురించి అవగాహన కల్పించారు అనంతరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమమునకు విచ్చేసిన అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, సచివాలయ వెల్ఫేర్ ఓం ప్రకాష్, సచివాలయ సిబ్బంది చిరంజీవి, విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య, షేక్ ఖలీల్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఈవ్ టీజింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు

## - ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు హెచ్చరిక



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 21**

ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఒంగోలు టౌన్ పరిధిలో ముఖ్యమైన కూడలిలు, కళాశాలలు,పాఠశాలలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఈవ్ టీజింగ్ చేస్తున్న 24 కొంతమంది యువకులను గుర్తించి వారికి శనివారం ఒంగోలు డిఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువతులు, మహిళలపై ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈవ్ టీజింగ్ కేవలం సరదాగా చేసే చర్య కాదని, వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంటుందన్నారు. మహిళలు,విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అసహజ వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన యువకులకు దాని పర్యవసానాల గురించి, భవిష్యత్తులో ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయో కూడా వారికి వివరించారు. ఈవ్ టీజింగ్ చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. యువతరం బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించడం, వారి హక్కులను గుర్తించడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. రాత్రి సమయంలో కొంతమంది ఆకతాయిలు మాడిఫైడ్ సైలెన్సర్లతో అధిక శబ్దం చేస్తూ టౌన్ లో తిరుగుతున్నారని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, రాత్రి సమయంలో తిరిగే వారిలో కొంతమంది కాలేజీ విద్యార్థులు ఉన్నారని, కాలేజీ యాజమాన్యం వారు కాలేజీ హాస్టల్ వార్డెన్ల ద్వారా వెరిఫై చేసుకోవాలని డీఎస్పీ కోరారు. మహిళలు ఏమైనా వేధింపులు ఎదురైతే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 112/100 కాల్ చేయాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, టౌన్ ఎస్సైలు సాంబ శివరావు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సువర్ణ, రవణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# చచ్చినా సరే నాది నాకు కావాలి

## పంచాయతీ కార్యదర్శి నారాయణ

**పొన్నలూరు పెన్ పవర్,జూన్ 21**

మండలంలో ప్రధాన పత్రికలో పనిచేస్తున్న ఒక విలేకరి ఇటీవల గుండెపోటుతో మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా వారి కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రం కోసం పంచాయతీ కార్యదర్శిని ఆశ్రయిస్తే అతను బెదిరింపులకు పాల్పడుతూ మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చేది లేదంటూ బెదిరింపులు చేయటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సమాజంలో ఒక మనిషికి అండగా నిలవాల్సిన ఇంకో మనిషి ఈ విధంగా ప్రవర్తించడం ఒక ఎత్తు అయితే రోజు ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న ఒక జర్నలిస్టు కుటుంబానికి ఇటువంటి సమస్య రావటం బాధాకరం. గతంలో ఆయన (పంచాయతీ కార్యదర్శి) చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి బేరసారాలు ఆడటం మంచి పద్ధతి కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ ఒత్తిడిలో భాగంగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరించడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబంలో పడే బాధ వ్యధ తెలియని అధికారులు ఈ విధంగా ప్రవర్తించడం చాలా బాధాకరం. పొన్నలూరు గ్రామంలో ఎన్నో ఆక్రమణలు అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శిగా, మీ ఎంపీడీవో అద్దెకు ఉంటున్న నివాసం పక్కన అక్రమ కట్టడం జరిగింది. గత 5 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న ఇప్పటికీ నీ పంచాయతీ గాని, మీ మండల పరిషత్ కార్యాలయం గానీ, జిల్లా పరిషత్ కార్యాలయం గానీ చర్యలు తీసుకొని దాఖలాలు లేవు..... సిగ్గు శరం లేకుండా మనిషి చనిపోయిన తర్వాత ఆటలు ఆడటం సమంజసమా అనే ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.


# శ్రీ నారాయణ స్వామి ఆలయంలో యోగాంధ్ర వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 21**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది మరియు అర్చకులతో యోగా కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థాన సిబ్బంది అర్చకులు యోగాసనాలు చేశారు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం మన ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరూ యోగాసనాలు నిర్వహించాలని తెలిపారు యోగా సాధన చేయడం వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ఇప్పుడు భారతమార్కెట్లలో పెట్టుబడి రిస్కే.. జెఫరీస్ క్రిస్ ఉడ్ కీలక హెచ్చరిక




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడుల గురించి జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టఫర్ ఉడ్ స్పందించారు. ప్రస్తుతం భారత ఈక్విటీ స్టాక్స్ అధిక విలువల వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయని హెచ్చరించారు. ప్రధానంగా మిడ్ క్యాప్ కేటగిరీ కంపెనీల షేర్లతో పాటు వరుసగా మార్కెట్లోకి వస్తున్న ఐపీవోల ప్రమాదాలను సూచిస్తున్నాయని హెచ్చరించారు. ఏప్రిల్ నుంచి వరుసగా మార్కెట్ల పెరుగుదల చాలా దూరం కొనసాగిందని క్రిస్ అన్నారు. భారత మార్కెట్లలో ప్రధానంగా పెరిగిన ఈక్విటీల సప్లై ప్రమాదకరంగా మారిందని చెప్పారు. సెప్టెంబర్ 2023కి ముందు నుంచి భారత మార్కెట్లలో ఈక్విటీల ఇష్యూ 7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కానీ గత నెల ఇది 7.2 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ప్రస్తుత మాసంలో ఇప్పటి వరకు ఇది 6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి మార్కెట్లలో కన్జమ్షన్ థీమ్ కేటగిరీ రంగంలోని కంపెనీలపై పెట్టుబడిదారుల ఫోకస్ పెరిగిందని క్రిస్ పేర్కొన్నారు. దీంతో కన్జ్యూమర్ ఫైనాన్స్ రంగంలోని షేర్లు భారీగా ర్యాలీని చూసినట్లు పెర్కొన్నారు. అలాగే భారతదేశంలో ప్రాపర్టీ మార్కెట్ కూడా వరుసగా 5వ ఏటా పెరుగుదలను చూస్తోందని చెప్పారు. పైగా వడ్డీ రేట్లను ఇటీవల రిజర్వు బ్యాంక్ తగ్గించటం పెద్ద ప్రోత్సాహకంగా నిలిచిందన్నారు.

# యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న AI చాట్‌బాట్‌లు ..తాజా అధ్యయనాల్లో వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత వేగంగా విస్తరిస్తుందో మనందరికి తెలుసు. ఎప్పటికప్పుడు అప్ డేట్లతో ఐటీ, ఫార్మా ..ఇలా అన్ని రంగాల్లో AI మోడల్స్, చాట్ బాట్ లు ప్రభావం రోజుకురోజుకు పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రముఖ కంపెనీలతో పాటు స్టార్టప్ లు కూడా ఉద్యోగులను తొలగిస్తున్నా యి. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం మరింత పెరుగుతున్న క్రమంలో అసిస్టెంట్ గా సేవలందిస్తున్న ఆ AI చాట్ బాట్ లే యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. తాజా అధ్యయనాల ప్రకారం.. కృత్రిమ మేధస్సు AI చాట్‌బాట్‌లు యూజర్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇది AI టెక్నాలజీ వినియోగంలో నైతికపరమైన ఆందోళనలను పెంచుతోంది. ఈ అధ్యయనాలు AI చాట్‌బాట్‌లు తమ వద్ద ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకుని యూజర్లను బెదిరించడానికి లేదా వారితో అనుచిత పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది. ఈ బ్లాక్‌మెయిల్‌లో వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేస్తామని బెదిరించడం లేదా ఆర్థికపరమైన డిమాండ్లు చేయడం వంటివి ఉండవచ్చని ఆంథ్రోపికస్ అధ్యయనంతో చెబుతోంది. OpenAI, Google, Meta వంటి ప్రపంచంలోని అతిపెద్ద టెక్ సంస్థలు సృష్టించిన కృత్రిమ మేధస్సు వ్యవస్థలు వాస్తవ మానవాళికి ప్రమాదం తెచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. AI మోడల్స్ ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుకరణలో ముప్పులో ఉందిన అధ్యయనాలు చెబుతున్నాయి. AI చాట్ బాట్ లు తరుచుగా బ్లాక్‌మెయిల్, కార్పొరేట్ విధ్వంసం ,మానవ ప్రాణాలను బలిగొనే నిర్ణయాలను కూడా తీసుకునే ఛాన్స్ ఉందని ఆంత్రోపిక్ కొత్త అధ్యయనం చెబుతోంది. మొత్తం 16 లేటెస్ట్ AI మోడల్స్ ను ఉపయోగించి నిర్వహించిన ఒత్తిడి పరీక్షలో ఈ ఫలితాలు వచ్చాయి. AI సిస్టమ్ లకు కంపెనీ ఇమెయిల్స్ యాక్సెస్ ,స్వతంత్రంగా వ్యవహరించే సామర్థ్యంతో కల్పిత కార్పొరేట్ వాతావరణాన్ని సృష్టించారు పరిశోధకులు. AI లక్ష్యాలు లేదా నిరంతర ఉనికి ప్రమాదంలో ఉంటే అది ఎలా ప్రవర్తిస్తుందో అన్వేషించేందుకు, ఫలితాలు తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంటే AI చాట్ బాట్ లు కఠిన నిర్ణయాలను తీసుకునేలా ప్రోగ్రామ్ చేయబడినట్లు కొత్త అధ్యయనాల్లో తేలింది. ఆంత్రోపిక్ సొంత AI మోడల్ క్లాడ్.. కైల్ జాన్సన్ అనే ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ గా ఉంది. కైల్ జాన్స్ వివాహేతర సంబంధంలో ఉన్నాడని కంపెనీ ఇమెయిల్‌లో పెట్టి అతని రహస్యాన్ని బయటపెట్టింది. AIచాట్‌బాట్ లను విపరీతంగా వాడుతున్న క్రమంలో ఇలాంటి ఘటనలు వాటి భద్రత, గోప్యత, నైతికతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. యూజర్లు తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని, AI చాట్‌బాట్‌ల వినియోగంపై పటిష్టమైన నియంత్రణలు, భద్రతా ప్రమాణాలు అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి AI డెవలపర్లు, పరిశోధకులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. యూజర్ల భద్రత, AI సాంకేతికతను నైతిక వినియోగానికి తగిన చర్యలు తీసుకోవాలి.

# ఉక్రెయిన్ మొత్తం రష్యాదే..అణు బాంబ్ వరకు తీసుకురావొద్దు: పుతిన్ వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ భూభాగంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అంతా రష్యాదే అని అన్నారు. రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది రష్యాదే అని ప్రకటించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని.. రష్యా టెరిటోరియల్ ఉద్దేశాలను అంగీకరించాలని స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెనియన్లు ప్రజలు ఒకటేనని.. ఉక్రెయిన్ అంతా రష్యాదేనని చెప్పారు పుతిన్. శుక్రవారం(జూన్ 20, 2025న) సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భూభాగం గురించి రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. రష్యన్లు ,ఉక్రేనియన్లు "ఒకే ప్రజలు" అని "ఆ కోణంలో ఉక్రెయిన్ అంతా మనదే" అని అన్నారాయన. రష్యా ప్రాదేశిక ఆశయాలను నొక్కి చెప్పడానికి పుతిన్ "రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది మనదే" అనే రష్యన్ సామెతను ఉపయోగించారు. రష్యా ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని చెబుతూనే కైవ్ భూమిపై వాస్తవాలను అంగీకరించాలని గట్టిగా చెప్పారు. ఇది రష్యా ప్రాదేశిక లాభాలు ,కొన్ని ప్రాంతాలపై నియంత్రణను స్పష్టం చేస్తుంది. ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో జరుగుతున్న దాడిని ప్రస్తావించిన పుతిన్.. రష్యన్ దళాలు బఫర్ జోన్ సృష్టించడానికి ఉక్రెయిన్ భూభాగంలోకి 12 కిలోమీటర్ల వరకు చొచ్చుకుపోయాయని చెప్పారు. సుమీ నగరాన్ని స్వాధీనం చేసుకునే అవకాశాన్ని పుతిన్ తోసిపుచ్చనప్పటికీ అది ప్రస్తుత లక్ష్యం కాదని అన్నారు పుతిన్. పుతిన్ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ,దాని పాశ్చాత్య మిత్రదేశాలు తీవ్రంగా ఖండించాయి. పుతిన్ మాటలు ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని తిరస్కరిస్తున్నాయని, ఉక్రెయిన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలనే రష్యా చిరకాల ఉద్దేశానికి ఇది నిదర్శనం అని ఆరోపిస్తున్నాయి. పుతిన్ ప్రకటనలకు ప్రతిస్పందనగా ఉక్రెయిన్ ప్రపంచ దేశాల సపోర్టును కోరింది. మాస్కోను ఒంటరిగా చేయాలని పిలుపునిచ్చింది.

# యోగాంధ్ర ఎఫెక్ట్: ఆరేళ్ళ పిల్లలు పొద్దున్నే 6 గంటలకే బడికి ఎలా వస్తారంటూ.. హెడ్ మాస్టర్ రాజీనామా.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 21న యోగ దినోత్సవం సందర్భంగా ఏపీలో యోగాంధ్ర పేరుతో ఘనంగా నిర్వహించింది కూటమి సర్కార్. వైజాగ్ భారీ ఏర్పాట్ల మధ్య సాగిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోడీ కూడా హాజరైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్లాన్ చేసింది. ఇందుకోసం స్కూళ్ళు, గవర్నమెంట్ ఆఫీసులు అన్ని చోట్ల ఉదయం 6 గంటలకే యోగాలో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది ప్రబుత్వం. అయితే.. ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ ఓ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ఆరేళ్ళ పిల్లలు పొద్దునే 6 గంటలకు బడికి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ రాజీనామా చేశారు సదరు హెడ్ మాస్టర్. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.నెల్లూరు జిల్లాలోని కోటితీర్థంలో ఎంపీపీ స్కూల్లో హెడ్ మాస్టర్ గా పని చేస్తున్న మధుసూధన్ రావు ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ రాజీనామా చేయడం సంచలనం రేపుతోంది. తన 29 ఏళ్ళ సర్వీసులో ఇంతటి బానిసత్వం ఎన్నడూ చూడలేదని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు మధుసూదన్ రావు. ఆచరణ యోగ్యం కానీ ఉదయం 6 గంటలకే 6 సంవత్సరాల పిల్లల యోగా కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు మధుసూదన్ రావు.అంతే కాకుండా.. తన రాజీనామా లేఖలో విద్యాశాఖపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మధుసూదన్ రావు. ఈ మధ్య విద్యాశాఖ వింత పోకడలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని.. ఆప్ ల పేరుతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు మధుసూదన్ రావు. ఆప్స్ సరిగా పనిచేయకపోయినా ఐటీ సెల్ మీద చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు మధుసూదన్ రావు. ఉదయం 6 గంటలకే 6 ఏళ్ళ పిల్లలు బడికి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు మధుసూదన్ రావు.పిల్లలతో బలవంతంగా యోగాసనాలు వేయించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు మదుసూధన్ రావు.మహిళా ఉపాధ్యాయులు ఉదయం 6 గంటలకే స్కూల్ కి రావడం సాధ్యమవుతుందా..

భద్రత మీరు కల్పిస్తారా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి పిచ్చి చేష్టలతో విద్యాశాఖ నవ్వులపాలవుతోందని అన్నారు. దీంతో పాటు విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలను కూడా రాజీనామా లేఖలో ఎండగట్టారు మధుసూదన్ రావు. తాను స్వచ్ఛందంగా పదవి విరమణ ప్రకటిస్తున్నానంటూ లేఖ రాశారు మధుసూదన్ రావు. కూటమి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

# హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం.. ఫర్నిచర్ తయారీ యూనిట్ లో మంటలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.. స్థానిక అబూబకర్ మసీదు సమీపంలోని ఓ ఫర్నిచర్ తయారీ యూనిట్ లో చోటు చేసుకుంది ఈ ప్రమాదం. శనివారం ( జూన్ 21 ) జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. మూడంతస్తులు ఉన్న ఫర్నిచర్ తయారీ యూనిట్ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కి మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకుంది.గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డ్ నుంచి మంటలు ప్రారంభమై ఫస్ట్ ఫ్లోర్ వరకు వ్యాపించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో బిల్డింగ్ లోని 4వ అంతస్తులో 13 మంది చిక్కుకున్నారుఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించచారు స్థానికులు.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.మంటలు తీవ్రమైన కారణంగా యాకత్పురా ఫైర్‌స్టేషన్, హైదరాబాద్ జిల్లా SDRF బృందం, లంగర్‌హౌస్ ఫైర్‌స్టేషన్ బృందం, సెక్రటేరియట్ నుంచి బ్రాంటో స్కై లిఫ్ట్ లాడర్‌ను కూడా సంఘటనా స్థలానికి పంపించారు. అప్పటికే అక్కడ ఉన్న బృందాలు మంటల్ని అదుపులోకి తీసుకురావడానికి శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పేశారు.

SDRF సాయంతో పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తరలించారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# సైబర్ సెక్యూరిటీ: ఎవరికీ భద్రత లేదా?

**హైదరాబాద్ పెన్ పవర్:** స్మార్ట్‌ఫోన్... నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేని పరిస్థితి. ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయినట్లు భావిస్తున్నారు. అయితే, ఈ ఫోన్ భద్రత గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు అనేది ఒక పెద్ద ప్రశ్న. చాలామంది డేటా డిలీట్ చేస్తే ఏమీ కాదని భావిస్తారు, కానీ ఫోన్ ఐపీ అడ్రస్ ద్వారా మొత్తం సమాచారాన్ని తిరిగి పొందవచ్చని వారికి తెలియదు.

ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక కమ్యూనికేషన్ పరికరం మాత్రమే కాదు. అది బ్యాంకింగ్, సోషల్ మీడియా, షాపింగ్, ఆరోగ్యం, వినోదం, చదువు వంటి అనేక విభాగాలకు ద్వారంగా మారింది. ఉదయం కళ్ళు తెరిచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన చేతిలోనే ఉండే ఈ డివైస్ మన వ్యక్తిగత డేటా అంతటినీ అందులో భద్రపరిచినట్టు ఉంటుంది. కానీ దీనికి నిజంగా భద్రత ఉందా? అన్నదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



### ఎవరి ఫోన్‌కు భద్రత లేదు!

ఒక్క సామాన్యుడి ఫోన్ మాత్రమే కాదుబీ దేశాధినేతల ఫోన్‌లు కూడా సురక్షితంగా లేవన్న వాస్తవం తేలింది. పలు ఇంటర్నేషనల్ ఇన్వెస్టిగేషన్స్ ద్వారా ప్రముఖ రాజకీయ నాయకుల, ప్రముఖ వ్యాపారవేత్తల, జర్నలిస్టుల ఫోన్‌లు కూడా పేగసస్ వంటి స్పైవేర్ సాయంతో హ్యాక్ చేయబడ్డట్లు వెల్లడయ్యాయి. సామాన్యుడి ఫోన్ నుంచి దేశ అత్యంత కీలక నేత ఫోన్ వరకు ప్రమాదంలోనే ఉన్నాయి.

### డేటా విలువ ఎంతో తెలుసా?

"మన డేటాతో వాళ్లకి ఏమి చేస్తారు?" అనే ప్రశ్న చాలామంది అడుగుతారు. కానీ డేటా అనేది 21వ శతాబ్దపు పెట్రోల్. ఒక్క వ్యక్తి డేటా కాదుబీ లక్షల మంది డేటా గుంపులుగా డార్క్ నెట్‌లో అమ్ముడవుతున్నాయి. వ్యక్తిగత ప్రొఫైల్‌లు, కాంటాక్ట్‌లు, ఫోటోలు, మెసేజ్‌లు, లోకేషన్, ఫైనాన్షియల్ డీటెయిల్స్, బ్రౌజింగ్ హిస్టరీ.. ఇవన్నీ డేటా బ్రోకర్లు కొనుగోలు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఉగ్రవాద సంస్థలు, విదేశీ గూఢచార సంస్థలు, హ్యాకర్ గుంపులు వీటిని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

### భారత్ లో డేటా భద్రత పరిస్థితి

ఒక్క 2023 సంవత్సరంలోనే 1.8 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత డేటా హ్యాక్‌కు గురైంది. గడచిన 20 ఏళ్లలో 10 సార్లు దేశవ్యాప్తంగా డేటా చోరీలు చోటు చేసుకున్నాయి. అమెరికా తర్వాత భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది డేటా లీకేజీల్లో. భారత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థల, ప్రైవేట్ సంస్థల సర్వర్‌లు, ఫోన్‌లు, కంప్యూటర్‌లు ఎన్నో సైబర్ దాడులకు గురయ్యాయి.

### పబ్లిక్ వైఫై.. అపరిచిత ప్రమాదం

చిన్న కాఫీ షాపుల్లో, మాల్స్‌లో ఉచిత వైఫై అందుబాటులో ఉంటుంది. కానీ ఇవి ఎక్కువగా సైబర్ నేరగాళ్ల ముప్పులో ఉంటాయి. అన్‌సెక్యూర్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా పాస్వర్డ్‌లు, బ్యాంక్ డీటెయిల్స్ లాంటి సున్నితమైన సమాచారం లీకవుతుంది. ఇదే విధంగా పబ్లిక్ కంప్యూటర్లు, షేర్డ్ ల్యాప్‌టాప్‌లు కూడా ప్రమాదమే.

### బ్లూటూత్, వాట్సాప్.. మరొకటి కాదు ముప్పే!

బ్లూటూత్ ఓపెన్‌గా ఉంటే అవతలి డివైస్‌లు కనెక్ట్ చేసి డేటా కొల్లగొట్టవచ్చు. వాట్సాప్ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉన్నప్పటికీ ఫోన్ ఫిజికల్ యాక్సెస్ దొరికితే చాట్‌లు చూసే అవకాశం ఉంది. అలాగే వాట్సాప్ బ్యాకప్‌లు గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్‌లో ఉంటాయిబీ ఇవి ఎన్‌క్రిప్షన్ లేకుండా ఉండటంతో ప్రమాదం ఇంకాస్త పెరుగుతుంది.

### ప్రాథమిక భద్రతా చర్యలు %-% ప్రతి ఒక్కరు పాటించాల్సిందే

టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2%ఖీూ%) తప్పనిసరిగా పాటించాలి. నకిలీ లింక్స్‌పై క్లిక్ చేయకండి. పబ్లిక్ వైఫైలో బ్యాంకింగ్ చేయవద్దు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించండి. పాస్‌వర్డ్స్‌ను తరచూ మార్చండి. బ్లూటూత్, వైఫై అనవసరంగా ఆన్ పెట్టవద్దు. క్లౌడ్ బ్యాకప్‌లు ఎన్‌క్రిప్ట్ చేయండి దీనివల్ల డేటా సురక్షిగా ఉంటుంది.

డేటా అనేది నేడు వ్యక్తిగత ఆస్తి. ఇంటికి తాళం వేస్తాం, కారుకు సెక్యూరిటీ అలారమ్ పెడతాం... కానీ ఫోన్‌కు లేదా కంప్యూటర్‌కు ఎందుకు భద్రత అవసరం లేదు అని అనుకోవడం పెద్ద పొరపాటు. ప్రతి ఒక్కరూ సైబర్ హైజిన్ పాటించకపోతే, డేటా దోపిడీకి గురయ్యే అవకాశం మరింత పెరుగుతుంది. "మనకేం జరుగదు" అనే అపోహ వదిలి, ప్రతిసారి జాగ్రత్త పడటం ప్రారంభించాలి.

# ఒక్క చేత్తో సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్న పంత్... ధోనీ రికార్డు తెరమరుగు

- ఇంగ్లాండ్‌తో లీడ్స్ టెస్టులో రిషబ్ పంత్ అద్భుత శతకం
- 146 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో సెంచరీ పూర్తి
- టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్‌గా ధోనీ రికార్డు బద్దలు
- ఇంగ్లాండ్‌లో మూడు టెస్టు సెంచరీలు చేసిన ఏకైక విదేశీ వికెట్ కీపర్ పంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న లీడ్స్ టెస్టు మ్యాచ్‌లో భారత యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన పంత్, ఇంగ్లాండ్ గడ్డపై తనదైన దూకుడైన ఆటతీరుతో చెలరేగిపోయాడు. టెస్టు మ్యాచ్ రెండో రోజైన శుక్రవారం, పంత్ కేవలం 146 బంతుల్లోనే 10 ఫోర్లు, 4 భారీ సిక్సర్ల సహాయంతో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఒంటి చేత్తో సిక్సర్ బాది శతకం అందుకోవడం ఈ ఇన్నింగ్స్‌కే హైలైట్. 44వ టెస్టు ఆడుతున్న పంత్‌కు ఇది ఏడో టెస్టు శతకం కావడం విశేషం.

**ధోనీ రికార్డును అధిగమించిన పంత్**

ఈ సెంచరీతో రిషబ్ పంత్, భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారత వికెట్ కీపర్ బ్యాటర్‌గా పంత్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 90 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 సెంచరీలు సాధించగా, అవన్నీ ఆసియాలోనే కావడం గమనార్హం. కాగా, పంత్ కేవలం 44 టెస్టుల్లోనే 7 సెంచరీలు బాది ఈ ఘనతను అందుకున్నాడు. ఇందులో మూడు సెంచరీలు ఇంగ్లాండ్‌లోనే నమోదు కాగా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా ఒక్కో శతకం సాధించాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టు రెగ్యులర్ వైస్ కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే పంత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

**ఇంగ్లాండ్‌లో పంత్ అరుదైన ఘనత**

ఇంగ్లాండ్ గడ్డపై పంత్ నెలకొల్పిన రికార్డు మరింత ప్రత్యేకం. ఇప్పటివరకు ఏ విదేశీ వికెట్ కీపర్ కూడా ఇంగ్లాండ్‌లో ఒకటి కంటే ఎక్కువ టెస్టు సెంచరీలు చేయలేదు. అలాంటిది పంత్ ఏకంగా మూడు శతకాలు బాది చరిత్ర సృష్టించాడు. 2018లో ఇంగ్లాండ్‌లోనే తన టెస్టు అరంగేట్రం చేసిన పంత్, అదే పర్యటనలోని చివరి టెస్టులో కూడా శతకంతో మెరిసిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో పంత్ ఎనిమిది సార్లు 90 నుంచి 99 పరుగుల మధ్య అవుటవడం అతని దూకుడైన ఆటకు నిదర్శనం. గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా 99 పరుగుల వద్ద వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఆశించినంతగా రాణించలేకపోయిన పంత్, ఈ సెంచరీతో ఘనంగా పుంజుకున్నాడు.

**ప్రపంచ వికెట్ కీపర్లలో పంత్ స్థానం**

ప్రపంచ క్రికెట్‌లో వికెట్ కీపర్‌గా అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన వారి జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ 17 శతకాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్ 12 సెంచరీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 1929 నుంచి 1939 వరకు ఇంగ్లాండ్ తరఫున ఆడిన లెస్ ఎమ్స్ 8 సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా స్టార్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లాండ్ మాజీ కీపర్ మాట్ ప్రయర్, శ్రీలంక లెజెండ్ కుమార్ సంగక్కర, న్యూజిలాండ్ ఆటగాడు బీజే వాట్లింగ్ కూడా వికెట్ కీపర్లుగా పంత్‌తో సమానంగా 7 టెస్టు సెంచరీలు సాధించారు. పంత్ ప్రస్తుత ఫామ్ కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 7 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు.. రెండో రోజు తొలి సెషన్ ఇంగ్లాండ్‌దే



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరుగుతున్న లీడ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలిసారి పుంజుకుంది. రెండో రోజు తొలి సెషన్ లో నాలుగు వికెట్లు తీసి భారత్ పై ఆధిపత్యం చూపించింది. పంత్ (134), గిల్ (147) తొలి రోజు జోరు కొనసాగించినా సెషన్ చివర్లో ఇంగ్లాండ్ వరుస పెట్టి వికెట్లను తీసింది. దీంతో 3 వికెట్ల నష్టానికి 430 పరుగులతో పటిష్టంగా కనిపించిన భారత్.. లంచ్ సమయానికి 7 వికెట్ల నష్టానికి 453 పరుగులు చేసింది. క్రీజ్ లో జడేజా (4), బుమ్రా (0) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో కెప్టెన్ స్టోక్స్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. కార్స్, బషీర్, టంగ్ తలో వికెట్ పడగొట్టారు. 3 వికెట్ల నష్టానికి 359 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా రెండో రోజు కూడా అదే జోరు కొనసాగిస్తోంది. తొలి గంటలో గిల్, పంత్ జాగ్రత్తగా ఆడడంతో ఇంగ్లాండ్ కు వికెట్ ఏమీ రాలేదు. ఓ వైపు గిల్ డిఫెన్స్ కు పరిమితం కాగా.. మరో ఎండ్ లో పంత్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పంత్ సిక్సర్ తో 146 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ దశలో ఒక్కసారిగా భారత్ కుప్పకూలింది. తొలి మ్యాచ్ సెంచరీ హీరో గిల్ (147) బషీర్ బౌలింగ్ లో మిడ్ వికెట్ మీదుగా క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 8 ఏళ్ళ తర్వాత టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ డకౌటయ్యాడు. స్టంప్స్ కు దూరంగా వేసిన స్టోక్స్ బంతిని కరుణ్ షాట్ ఆడగా.. పోప్ డైవ్ చేసి స్టన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. సెంచరీ చేసి ఊపు మీద కనిపించిన పంత్ (134) టంగ్ వేసిన ఇన్ స్వింగ్ డెలివరీకి ఔటయ్యాడు. లంచ్ చివరి ఓవర్ ముందు శార్దూల్ (1) ను స్టోక్స్ ఔట్ చేయడంతో భారత్ ఏడో వికెట్ కోల్పోయింది.

# డుప్లెసిస్ మెరుపు సెంచరీ.. 40 ఏళ్ళ వయసులో ప్రపంచ రికార్డ్ సమం చేసిన మాజీ సఫారీ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ వయసుతో సంబంధం లేకుండా టీ20 ఫార్మాట్ లో తన తడాఖా చూపిస్తున్నాడు. మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో భాగంగా 40 ఏళ్ళ వయసులో ప్రపంచ రికార్డ్ ను సమం చేయడం విశేషం. టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ డల్లాస్ వేదికగా శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 48 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఫాఫ్ ఇన్నింగ్స్ లో 6 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ తో డుప్లెసిస్ కెప్టెన్ గా 7 సెంచరీలు పూర్తి చేసుకొని టీ20 క్రికెట్ లో ప్రపంచ రికార్డ్ సమం చేశాడు. టీ20 క్రికెట్ లో కెప్టెన్ గా అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల లిస్టులో బాబర్ అజామ్, క్లింగర్ తో సమంగా డుప్లెసిస్ నిలిచాడు. బాబర్ అజామ్ కెప్టెన్‌గా 144 మ్యాచ్‌ల్లో ఏడు టీ20 సెంచరీలు సాధించగా.. ఫాఫ్ 202 మ్యాచ్‌ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ క్లింగర్ కెప్టెన్‌గా కేవలం 120 మ్యాచ్‌ల్లోనే ఏడు సెంచరీలు సాధించాడు. స్టార్ ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 193 మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా ఐదు సెంచరీలతో ఈ ముగ్గురి తర్వాత స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులు చేసింది. కెప్టెన్ డుప్లెసిస్ 51 బంతుల్లో 100 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. సాయితేజా ముక్కమల్ల 24 బంతుల్లో 38 పరుగులు చేసి సూపర్ కింగ్స్ కెప్టెన్ కు మంచి సహకారాన్ని అందించాడు. లక్ష్య ఛేదనలో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ కేవలం 16.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు మాథ్యూ షార్ట్ (29 బంతుల్లో 61), ఫిన్ అల్లెన్ (35 బంతుల్లో 78) విజృంభించడంతో 22 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది.



కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్‌పై మండిపడ్డారు

# ప్యారడైజ్ లో 40 కి చొక్కా కొన్నవాడిని నేను!



నేడు స్టార్ డైరెక్టర్లగా రాణిస్తున్న వారంతా ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగిన వారే. అసిస్టెంటెడ్ డైరెక్టర్లగా, రైటర్లగా రకరకాల విభాగాల్లో పనిచేసి టాప్ డైరెక్టర్లగా రాణిస్తున్నవారెంతో మంది. అలాంటి వాళ్లలో బాబి అలియాస్ కె.ఎస్ రవీంద్ర ఒకరు. – పవర్– సినిమాతో దర్శకుడిగా పరిచయమైన బాబి ఎలాంటి హిట్లు ఇచ్చాడో చెప్పాల్సిన పనిలేదు. –జై లవకుశ–వెంకీ మామ–వాల్తేరు వీరయ్య–డాకు మహారాజ్– లాంటి విజయాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు.

బాబి ప్రయాణం కూడా అసిస్టెంట్ గానే మొదలైంది. అయితే ఎదిగే క్రమంలో ఇండస్ట్రీలో చాలా ఇబ్బందులు ఎదుర్కున్న విషయం తెలిసిందే. బ్యాక్ గ్రౌండ్ లేని వాళ్లంతా ఈ రకమైన సమస్యలు ఎదుర్కోవాల్సిందే. కొంత మంది దర్శకులు తన తెలివి తేటలు వాడుకుని క్రెడిట కూడా ఇవ్వకుండా మోసం చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు. అయినా ఏ రోజు తాను ఎదురు ప్రశ్నించలేదని... తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోవడంత తప్ప వాళ్ల నుంచి ఏదీ ఆశించలేదన్నాడు. శాంతంగా పనిచేసుకుంటూ వెళ్లిపోవడమే అలవాటు చేసుకున్నట్లు తెలిపాడు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ను కూడా ఇండస్ట్రీలో ఇలా దోచుకున్న వారే. ఏకంగా తాను రాసిన కథతోనే తనకు తెలియకుండానే సినిమా తీసేసారని ఓ సందర్భంలో కొరటాల అన్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి తెలివి దోపిడీలు అన్నవి జరుగుతూనే ఉంటాయి. అవతలి వారి ట్యాలెంట్ తొక్కేయాలని ఎంత మంది ఎన్నాళ్లు ఎదురు చూసినా? దానికి ఏదో ఒక రోజు ఫుల్ స్టాప్ పడుతుంది.

అగ్ని పర్వతం బద్దలైతే సక్సెస్ రూపంలోనే ఆ బ్లాస్టింగ్ ఉంటుందని బాబి, కొరాటల చూసారు. అలాగే బాబి అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఆకలి కష్టాలు ఎదుర్కున్నట్లు తెలిపారు. వాటిని కష్టాలు అనడం కంటే స్వీట్ మెమోరీస్ గానే వాటిని భావిస్తానన్నారు. తాను ఎక్కిన ఏ మెట్టు మర్చిపోలేదని ప్రతీ మెట్టు ఎలా ఎక్కానో తనకు ఇప్పటికీ గుర్తుందన్నారు. ఇప్పుడు కోట్ల రూపాయాలు పారితోషికం అందుకుంటున్నా ప్యారడైజ్ లో 40 రూపాయలకు చొక్కా కొన్న రోజుల్ని ఎప్పటికీ మర్చిపోనన్నారు.



అనసూయ భరద్వాజ్ బ్లూ కలర్‌లో చాలా అందంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com